నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎంజీఎం, ప్రాంతీయ కంటి ఆసు పత్రి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, వర్ధన్నపేట ప్రభుత్వ ప్రభుత్వాసుపత్రుల పనితీరు, సాధించిన లక్ష్యాలు, అవసరాలపై కలెక్టర్ కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించి, లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఆదే శించారు. ప్రతి ఆసుపత్రిలో పేషంట్ల హక్కులు, కర్తవ్యం వివరాలు తెలిపే బోర్డును ప్రదర్శించాలన్నారు. సీకేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవా లని, సివిల్ వర్క్స్ చేయుటకు వెంటనే ప్రతిపాదన లు సమర్పించాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో శవ పరీక్షల కేంద్ర మరమ్మత్తుల ఏర్పాట్లపై సమీక్షించి అందులో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో వెంటనే ఆటో జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు ప్రభుత్వాసుపత్రుల సూపరింటెండెంట్‌లు కిషోర్, నరసింహస్వామి, భరత్ కుమార్, పద్మావతి, రామమూర్తి, వైద్యాధికారులు శ్రీనివాస్, సత్యజిత్ రే, రాజు, లతా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మల గీతాంబా

నవతెలంగాణ-వరంగల్



స్త్రీలు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు ముందస్తుగానే తీసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మల గీతాంబా అన్నారు. దర్గా, రంగశాయిపేట కమ్యూనిటీ హాల్ లో గురువారం రుద్రమదేవి స్వచ్ఛంద సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న స్త్రీలకు ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీనిర్మలా గీతాంబా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి ఎం.సాయికుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావులు ప్రారంభించారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబా మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు వివిధ రోగాలకు గురి అవుతుంటారు. ప్రధానంగా స్త్రీలు కుటుంబ బాధ్యత, పిల్లల బాధ్యత లలో నిమ గ్నమై వారి శరీరంలో జరిగే అనారోగ్య సమస్యలను త్వరగా గుర్తించక, సరియైన పౌష్టిక ఆహారం భుజించక వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ఎక్కువ మంది స్త్రీలు రక్తహీనత, మానసిక, సాంఘిక, ఆర్థిక సమస్యలతో పాటు వ్యక్తిగతంగా వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తు న్నారు. అందుకే స్త్రీలకు రక్తహీనత సమస్యలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, ప్రతి స్త్రీ తన ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, సామాజిక బాధ్యతతో జీవించాలని కోరారు. స్వచ్ఛంధ సంస్థల ద్వారా వైద్య ఆరో గ్యశాఖ సేవలను విస్తృతం చేయాలని తెలిపారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాలలో, మండలాలలో, పట్టణ ప్రాంతంలోని ఆరోగ్య సమస్యాత్మక ప్రాంతాల ప్రజలను గుర్తించి, వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖ అధికారులు ఆరోగ్య శిబిరాలకు సహకరిస్తూ ప్రజలలో నిరంతరం ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య విద్య బోధన చేయాలన్నారు. ప్రజలు కూడా వారి ఆరోగ్య సమస్యలకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా పరీక్షలు తగిన చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. గురువారం ఈ ఆరోగ్య శిబిరంలో 50 మంది పురుషులు, 61 మంది స్త్రీలు, 80 ల్యాబ్ పరీక్షలు మొత్తం 111 మందికి ఉచితంగా పరీక్షలు చేసి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మోహన్ సింగ్, సీఐ వెంకట రత్నం, ఎస్సై సురేష్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, రుద్రమదేవి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పొన్నం రాధిక, సీబీవో ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి..

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోనిరసన



నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మోడి ప్రభుత్వం మొండిచేయి చూపించిందని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పైస గణేష్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్ర బడ్జెట్‌పై నిరసన తెలిపారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-2026 బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన కేటాయింపులు చేయలేదన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు, ప్రైవేట్ శక్తులకు ధారాదత్తం చేసేలా బడ్జెట్ ఉందన్నారు. పూర్తి స్థాయిలో విద్యారంగాన్ని ప్రయివేటుపరం చేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. కొఠారి కమిషన్ ద్వారా 10 శాతం నిధులు కేంద్ర విద్యారంగానికి కేటాయించాల్సి ఉండగా వెనుకకు నెట్టేసిందన్నారు. కేవలం రూ.1,29,650 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. పాఠశాల విద్యకు రూ.78వేల 572 కోట్ల నిధులు ఇవ్వడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. వెంటనే కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలని, లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేయాల్సి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నపురెడ్డి సాయిజయందర్, అఖిల్, జీవన్, రమేష్, ప్రవీణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగరావు కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన బొంపెల్లి నర్సింగరావు గురువారం గుండె పోటుతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాధిత మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్లపెల్లి నారాయణ రావు, కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, పర్వతగిరి సొసైటీ చైర్మెన్ ఎం.మనోజ్ కుమార్, ఏనుగల్లు మాజీ ఉపసర్పంచ్ సతీష్ రావు, గ్రామ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఏనుమాముల మార్కెట్‌ను సందర్శించిన ఏడీ

- అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను గురువారం మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ సందర్శించారు. ముందుగా మార్కెట్‌లోని మిర్చి యార్డుకు వెళ్లి రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ ప్రధాన కార్యాలయంలో మార్కెట్ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో ఇటీవల సీసీఐ పత్తి కొనుగోళ్లలో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు సరిగ్గా నమోదు చేయకపోవడం, మార్కెట్ కమిటీ కార్యదర్శి పోలేపాక నిర్మల సస్పెన్షన్ తదితర విషయాలపై చర్చించారు. మార్కెట్‌లో క్రయవిక్రయాలు సజావుగా సాగేటట్లు చూడాలని సూచించారు. ఈసమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి, గ్రేడ్-2 కార్యదర్శులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మార్కెట్ అధికారులు పాల్గొన్నారు.

ఎదుగు బొదుగు లేక... పౌల్ట్రీ రైతుల ఆందోళన



ఆశించిన ధరలు లేకపాయే..!

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బర్డ్ ఫ్లూ గురించి భయం వద్దని పశుసంవర్ధక శాఖాధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఏ జిల్లా నుండి కూడా బర్డ్ ఫ్లూ వచ్చిన ఫిర్యాదులు అందలేదు. ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో తెలంగాణలోనూ ఆంధ్రప్రదేశ్ నుండి కోళ్లు రాకుండా చెక్‌పోస్టులలోనే అడ్డుకుంటున్నారు. ఇదిలావుంటే ఉత్తరభారతంలో ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలైన నేపథ్యంలో ఆ రాష్ట్రాల్లో పౌల్ట్రీ రైతులు చిక్స్ పెంపకాన్ని గణనీయంగా తగ్గించారు. గత మూడే ళ్లుగా సబ్సిడీపై ఇచ్చిన కోళ్ల ఫామ్‌లు పెద్దఎత్తున ఏర్పాటు చేయడంతో కోళ్లు, గుడ్ల ధరల్లో ఎదుగుబొదుగు లేకపోవడంతో ఆ రెండు రాష్ట్రాల్లో పౌల్ట్రీ రైతులు చిక్స్‌ను తగ్గించినట్లు పౌల్ట్రీ వర్గాలు 'నవతెలంగాణ'కు తెలిపాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బ్రాయిలర్ బర్డ్స్, కోడిగుడ్ల ధరలు పెరగాల్సి వున్నా పెరగకపోవడంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఉమ్మడి వరంగల్‌లో 35 లక్షల గుడ్లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రోజుకు 35 లక్షల కోడి గుడ్ల ఉత్పత్తి జరుగు తుంది. స్థానికంగా 5 లక్షల కోడిగుడ్లను వినియోగిస్తున్నారు. మరో 4 లక్షల గుడ్లు ఖమ్మం,కొత్తగూడెం,భద్రాచలం ప్రాంతాలకు ఎగుమతి కాగా మరో 25 లక్షలు మహారాష్ట్రకు ఎగుమతి అవుతున్నాయి. ఉమ్మడి వరంగల్‌లో 35 లక్షల లేయర్ బర్డ్స్ వున్నాయి.

ఎదుగుబొదుగు లేని ధరలు

ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలైన నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల్లో కోడిగుడ్లు, బ్రాయిలర్ బర్డ్స్ ధరలు గణనీయంగా పెరు గుతాయని పౌల్ట్రీ రైతులు ఆశించినా, ఆమేరకు ధరలు పెరుగకపోవడంతో రైతాం గం ఆందోళనలో వున్నారు. 100 గుడ్లకు రూ.440ల ధరగా ప్రకటించారు. ఫామ్ గేట్ వద్ద రూ.425లకే 100 గుడ్లను విక్రయిస్తున్నారు. రిటైల్‌గా ఒక్క కోడిగుడ్డు రూ.5ల నుండి రూ.5.50లకు విక్రయిస్తుండడం గమనార్హం.

ఉమ్మడి వరంగల్‌లో 20 వేల కిలోల చికెన్ వినియోగం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బ్రాయిలర్ బర్డ్స్ సుమారు 40 లక్షలున్నాయి. ఒక్కరోజు ఉమ్మడి వరంగల్‌లో 20 వేల కిలోల చికెన్‌ను వినియోగిస్తున్నారు. అంతేకాకుండా హైద్రాబాద్, నాగ్‌పూర్, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాలకు రోజుకు ఉమ్మడి వరంగల్ నుండి మరో 20 వేల కిలోలు చికెన్ (10వేలకోళ్లు) ఎగుమతి చేస్తున్నారు. 1 రోజు నుండి 35 రోజులకు పెంచేటప్పటికీ ఒక్క బ్రాయిలర్ రూ.1.800 గ్రాముల బరువు కలిగి వుంటుంది. 45 రోజులు పెంచితే సుమారు 2 కిలోల మేరకు బరువుంటుంది. బ్రాయిలర్ 1 కిలోకు రూ.90ల ధర వుంది. ఫామ్ గేట్ ధర రూ.82లే కావడం గమనార్హం. రిటైల్‌గా కిలో బ్రాయిలర్ చికెన్ రూ.240లకు విక్రయిస్తున్నారు. రిటైల్ ధరలపై నియంత్రణ లేకపోవడం విమర్శలకు తావిస్తుంది.

బర్డ్‌ఫ్లూపై అవగాహన సదస్సు

బర్డ్ ఫ్లూ వ్యాధిపై జిల్లా వెటర్నరీ శాఖాధికారులు ఈనెల 6వ తేదీన హన్మకొండలోని 'నెకొ' భవన్‌లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. బర్డ్ ఫ్లూ లక్షణాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల రైతులకు వివరించారు. పౌల్ట్రీ శాస్త్రవేత్తలు, ల్యాబ్ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సుమారు 50 మంది పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

వండుకుని తింటే బర్డ్ ఫ్లూ రాదు..

డాక్టర్ ఎం.బాలకృష్ణ, వెటర్నరీ అధికారి, వరంగల్

బ్రాయిలర్ కోళ్లను వండుకుని తింటే బర్డ్ ఫ్లూ రాదు. ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలో ఎక్కడా బర్డ్ ఫ్లూకు సంబంధించిన ఫిర్యాదులు రాలేదు. కొన్ని నమూనాలను మాత్రం ల్యాబ్‌కు పంపించాం. బ్రాయిలర్ పక్షులను కోసి డ్రెస్సింగ్ చేసే వర్కర్లు చేతికి తొడుగులు ధరించి ఆపనులు చేయాలి. తొడుగులు వినియోగించకపోతే ఆ కోళ్లకు బర్డ్ ఫ్లూ వుంటే వారికి మాత్రమే దాని ప్రభావం వుండే అవకాశముంటుంది. ఇంట్లో మహిళలు కూడా చికెన్‌ను కడిగేటప్పుడు చేతి తొడుగులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాల్సి వుంటుంది. చికెన్, గుడ్డును తినడం వల్ల ఈ వ్యాధి సంక్రమించదు. నాటుకోళ్లకు కొక్కెర వ్యాధి వస్తుంది. పౌల్ట్రీ రైతులు కోడిపిల్లల వయస్సును బట్టి ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలి. వ్యాధి సంక్రమించిన అనంతరం టీకాలు వేయడం వల్ల ప్రయోజనం వుండదు.

మూతపడ్డ స్టోన్ క్రషర్లు..

- క్రషర్ యజమానుల సమ్మెబాట
- సమ్మెతో కంకర సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:



మైనింగ్ పాలసీపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఆకస్మికంగా తనిఖీలు, రెన్యూవల్ ఫీజు పెంచడం, 10 సంవత్సరాలు ఇస్తున్నా రెన్యూవల్సినీ రెండు సంవత్సరాలకు తగ్గించడం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టోన్ క్రషర్స్ యజమానులు సమ్మె బాట పట్టారు. ఈ నెల 12 వ తేదీ నుండి స్టోన్ క్రషర్లు మూతపడడంతో కంకర కష్టాలు మొదలయ్యాయి. కన్‌స్ట్రక్షన్ మెటీరియల్‌కు కొరత ఏర్పడి నిర్మాణ రంగం స్తంభించిపోయింది. రోడ్డు పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీని భారీగా పెంచడం, కొత్త నిబంధనల పేరుతో వేధింపులకు దిగడం, దీన్ని నిరసిస్తూ క్రషర్ల యజమానులు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రషర్లు బంద్ కావడంతో పనిచేసే వందలాది మంది కూలీలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. కంకర సరఫరా ఆగిపోయింది. దీంతో రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కంకరతోపాటు ఇతర సామగ్రి ధరల పెరుగుదలకు అనుగుణంగా తమకు చెల్లింపులు జరిపేందుకు అధికారులు ఒప్పుకుంటేనే పనులు కొనసాగిస్తామని, లేకుంటే తమకు గిట్టుబాటు కాదని కాంట్రాక్టర్లు ఇప్పటికే అధికారులకు స్పష్టం చేశారు. కంకర, ఇసుక, రోబో శాండ్ ధరల పెరుగుదలతో నిర్మాణ రంగం స్తంభించింది. గతంలో రూ.1,000కి లభ్యమైన టన్ను ఇసుక.. ఇప్పుడు రూ.2,500 నుంచి 3 వేల వరకు పలుకుతున్నది. మైనింగ్ పాలసీ, సీనరేజి ఫీజు, పర్మిట్ ఫీజు, కాలుష్య నియంత్రణ మండలి, డీజీపీఎస్, ఈటీఎస్ విధానాలతో ఏర్పడిన సమస్యలతో విసిగివేసారి క్రషర్ యజమానులు సమ్మె బాట పట్టారు.

ఎస్‌బీఐ ఎదుట వాహనాలతో పొంచి ఉన్న ప్రమాదం..!

- సైడ్ కాలువ లేక నిలిచిన వాహనాలు
- మున్సిపల్ తీరే కారణమా..?

నవతెలంగాణ-వర్ధన్నపేట





వర్ధన్నపేట పురపాలక సంఘం ఏర్పడి ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ పేరుకే మున్సిపాలిటీగా చెప్పు కుంటున్నారు తప్ప అభివృద్ధిలో ఎక్కడ ముం దుకు పోలేదని స్థానికులు ఆరోపణలు చేస్తు న్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ప్రధానంగా ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పక్కనే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎస్‌బీఐ ముందు ద్విచక్ర వాహనాలు ఏర్పాటు చేయడంతో ప్రమాదం పొంచి ఉందని అధికారులు పట్టించు కోవాలని ఎన్నిసార్లు వాహనదారులు, వినియో గదారులు స్థానిక ప్రజలు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మున్సిపల్ అధికారుల తీరు ఉందని బహిరంగంగానే పలువురు విమర్శిస్తున్నారు. మూడు సంవత్సరాలుగా రోడ్డు వెడల్పులో భాగంగా ఎస్‌బీఐ బ్యాంకు వెనక్కి జరిపి నిర్మించినప్పటికీ బ్యాంకు ముందు సైడ్ కాలువ మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు మురికి కాలువకు బయటే జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలు నిలిపి తమ పనులకు వెళ్లడంతో నిత్యం వందల వందలాది వాహనాలు ఖమ్మం- వరంగల్ ఇరువైపులా ఆర్టీసీ బస్సులు, భారీ లారీలతో పాటు వేలమంది ప్రయాణిస్తున్నారు బస్టాండ్ నుండి బస్సు బయటికి రావాలన్న లోపలికి వెళ్లాలన్న ద్విచక్ర వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉండడంతో వాహన డ్రైవర్లతో పాటు ప్రయాణికులు, స్థానిక ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకు ముందు సుమారు 15 ఫీట్ల దారి వృధాగా ఉన్నప్పటికీ ద్విచక్ర వాహనాలు ఆరుబయటే పార్కింగ్ చేస్తున్నారు. దీనికి కారణం బ్యాంకు పక్కన నుండి సైడ్ కాలువ నిర్మించకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

- **సైడ్ కాలువ నిర్మిస్తేనే సమస్యకు పరిష్కారం..**

బ్యాంకు స్థల యజమాని తిరుపతిరెడ్డి

ఎస్‌బీఐ బ్యాంకు హోటల్ శ్రీరామ్, ఫైనాన్స్‌లకు వచ్చే ప్రజలు బ్యాంకు ముందు వాహనాలు నిలుపుదల చేస్తున్నారని మున్సిపాలిటీ అధికారులు సైడ్ కాలువ నిర్మిస్తే సమస్యకు పరిష్కారం అవుతు ందన్నారు. మురికినీరు కాల్వ రావడంతో వాహ నాలు రోడ్డుపైన నిలిపి వేస్తున్నారన్నారు . రోడ్డు వెంట మురుగునీరు ప్రవహిస్తుండడంతో ద్విచక్ర వాహనదారులు కాలువ అవతల వైపే వాహనాలు పెడుతున్నారని, కాలు నిర్మించి పూడ్చినట్లయితే 10 ఫీట్ల లోనికి వాహనాలు వచ్చి నిలుపుతారని, అండర్ గ్రౌండ్‌లో వాహనాలు పెట్టే అవకాశం ఉందని తక్షణమే సైడ్ కాలువ నిర్మించి సమస్యను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డుపై వాహనాల ఇబ్బందులపై బ్యాంకు స్థల యజమాని తిరుపతి రెడ్డిని వివరణ కోరగా ఆయన ఈవిధంగా స్పందించారు.కాలువ నిర్మించాలని మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడంతోపాటు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుకు సైతం విన్నవిం చుకున్నట్లు చెప్పారు. మున్సిపల్ అధికారులకు అనేక సార్లు చెప్పి లెటర్ కూడా ఇచ్చినట్లు తెలిపారు. వరంగల్ ఎంపీ కడియం కావ్యకు సైతం ప్రత్యేకంగా కలిసి విన్నవించానని తెలిపారు. సైడ్ కాలువ లేక ద్విచక్ర వాహనాలు రోడ్డుపై నిలుపుదల చేస్తున్నారని, మూడు సంవత్సరాలుగా తిరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదని తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో శంకర్ నాయక్ అధ్యక్షతన మండలంలోని వివిధ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమీక్షా సమావేశంలో భాగంగా ఎంపీటీసీల ఓటర్ లిస్ట్, పోలింగ్ స్టేషన్ల, వివరాలు అందరి ప్రజా ప్రతినిధులకు తెలియజేసినట్లు ఎంపీడీవో శంకర్ నాయక్ చెప్పారు. ఈసమావేశంలో కాంగ్రెస్ తరపున బోట్ల కనకరాజు, బీఆర్ఎస్ తరపున ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బిజెపి తరపున వినోద్, సీపీఐ(ఎం) తరపున యాకూబ్‌లు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

- 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయంలో ఈనెల 22నుండి 26వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవవేదిక పనులను గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో కలిసి గుండేటి నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా కార్పొరేటర్ గుండేటి నరేంద్ర విశ్వేశ్వరునికి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోనే జగదీశ్వర్, మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, పాశికంటి రమేష్, డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, బండారి భాస్కర్, రవీంద్రనాథ్‌శర్మ, గోరంటాల రాజు, మార్త ఆంజనేయులు, వెలిశాల రమేష్ బాబు, కంకల సదానందం, పెరుమాళ్ళ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు దేవాలయాలను కాపాడుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి

నవతెలంగాణ-రాయపర్తి



పూర్వపు దేవాలయాలు కాల గర్భంలో కలిసిపోకుండా కాపా డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తిలో ఉన్నటువంటి కాకతీయుల కాలం నాటి శివాలయాన్ని సందర్శించారు. ఆలయ స్థల చరిత్రను ఆలయ చైర్మన్ బందెల బాలరాజును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో అభివృద్ధి పనులు చేయడానికి అవసరమైన ఆర్థిక సాయం చేస్తానన్నారు. రానున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని సుందరీకరించాలని చైర్మన్ బందెల బాలరాజుకు, మాజీ సర్పంచ్ గారె నర్సయ్యకు తెలిపారు. శివాలయం, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల్లో ఉన్న మరమత్తు పనులు చేపట్టాలన్నారు. అనంతరం జేతురంతండాలోని దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించి పేయింటింగ్ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. తండాలో 50 కుటుంబాల వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల మధుకర్‌రెడ్డి, చందురామ్, ఎండీ అక్బర్, చందు సతీష్, ఎండీ యూసఫ్, గారె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

ఆరుగురిపై కేసు నమోదు..

నవతెలంగాణ-ఖానాపురం



నాటు సారా నిర్మూలనే ముఖ్య ధ్యేయంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహి ంచిన ఎక్సైజ్ శాఖ అధికారులు మండలంలోని నాజీతాండ, బోటిమీదితండా, మంగళ వారి పేట గ్రామాలలో గుడుంబా స్థావరాలపై గురువారం దాడులు నిర్వహించారు. ఈదాడులలో 57 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 1300 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారు చేసినా, సరఫరా చేసినా, ముడి సరుకులు నిల్వచేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులను హెచ్చరించారు. ఈదాడుల్లో స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగయ్య, శివకృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై రజిత, వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

కేయూ ఓఎస్‌డి మల్లారెడ్డిని తొలగించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ ఓఎస్‌డీ పోస్టులో నియమితులైన మల్లారెడ్డిని వెంటనే తొలగించాలని విద్యార్థి సంఘాల నాయకులు మట్టెడ కుమార్, ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వడ్డేపల్లి మధు, లంక రాజగోపాల్ రెడ్డి, హన్మకొండ జిల్లా కో ఆర్డినేటర్, ఎస్ఎస్‌యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ స్వేరో, మందశ్యామ్, కంతరపల్లి కదినద్, ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్,అడ్డూరి గణేష్, శ్రీకాంత్‌లు డిమాండ్‌చేశారు. గురు వారం ఏర్పాటుచేసిన సమావేశంలో యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి కలకోట్ల సుమన్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో తీవ్రఅన్యాయం చేశారని ఇదేంటని ప్రశ్నించిన విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి, బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిన చరిత్ర మల్లారెడ్డిదన్నారు. గత ఏడాది రిజిస్ట్రార్ పదవిలో ఉండి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో చదువుతున్నది ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ పేద విద్యార్థులు అని తెలిసి కూడా వారి వద్ద అధిక ఫీజులు వసూలు చేశారన్నారు.

ఓఎస్‌డీ పోస్టు నుండి తక్షణమే మల్లారెడ్డి తొలగించాలని, లేనిపక్షంలో దశల వారిగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

- **నాన్‌ఫామ్ అండ్ హెచ్‌డీ డీపీఎం ప్రకాష్**

నవతెలంగాణ-శాయంపేట



పౌష్టికాహారంతోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగ ఉంటారని. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ డీపీఎం ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని సురేఖమండల సమాఖ్య కార్యాలయంలోని సమావే మందిరంలో బుధవారం వివోఏలకు, వివో అధ్యక్ష, కార్యదర్శులకు, వివో హెల్త్‌సబ్ కమిటీ సభ్యులకు ఆహారం, పౌష్టికాహారం, ఆరోగ్యం, వాష్ కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా డీపీఎం ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు, పురుషులు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పు దినుసులు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగ ఉంచుకోవాలని లేనిపక్షంలో రోమలు, ఈగల బెడద పెరిగి అనారోగ్యబారిన పడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎ ఏపీఎం శ్రీలత, ఐసిడీఎస్ సూపర్వైజర్ సునీలరెడ్డి, ఏపీఎం శ్రీధర్‌రెడ్డి, సిసిలు కోవాలి విజయ్‌కుమార్, ప్రభాకర్, హేమలతో, సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలు శిరిష, వివోఏలు, వివోల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్న రహదారిని పట్టించుకోరేమీ ?

నవతెలంగాణ-ఆత్మకూరు



నూతనంగా నిర్మిస్తున్న నాలుగు వరసల జాతీయ రహదారి నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. మండలంలోని గుడెప్పహడ్ జంక్షన్ వద్ద 163 వ జాతీయ రహదారిపై వేసిన బిటిరోడ్డు దాదాపు 20 మీటర్ల వరకు ధ్వంసమైంది. రోడ్డుపాడై నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో జాతీయ రహదారి ప్రయాణికులు ప్రమాదాలకు గురైతున్నారు. జాతీయరహదారి నిర్మాణం పనులను అధికారులు పట్టించుకోకపోవడంపై వాహనదారులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా జాతీయ రహదారి నిర్మాణ పర్యవేక్షణ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ఏకశిల హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బడి అంటే చదవడం రాయడం మానసిక ఉల్లాసం కోసం ఆటలు పాటలు వీటితోపాటు అప్పుడప్పుడు పిల్లలకు నూతన ఉత్సాహం ఇవ్వడానికి కేయుసి రోడ్డు, హనుమకొండ ఏకశిల హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు నచ్చిన రకరకాల ఆహార పదార్థాలను తమ తల్లిదండ్రుల సహకారంతో చేసుకొని రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో తమ, పర భేద భావాలు లేకుండా పంచుకునే గుణంపెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందించిన తల్లిదండ్రులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజరెడ్డి, ఉపాధ్యాయులు దీపిక, రజిత, సుహాసిని, స్వాతి, సాయిరాం, శ్రవణ్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ మడికొండలో గురు వారం కాంగ్రెస్ నాయకులు బైరి లింగమూర్తి సోదరుడి కుమార్తె మనస్విని ,రేవంత్ ల నిశ్చితార్థంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పాల్గొని కాబోయే జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్త్రీ నిధి బకాయిలన్నీ వసూలు చేయాలి

- అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- ఆదాయ అభివృద్ధికే రుణాలు ఇవ్వాలి
- వరంగల్ డిఆర్డిఓ కౌసల్యాదేవి



నవతెలంగాణ-వరంగల్

స్త్రీనిధి అప్పుబకాయిలన్నీ సకాలంలో వసూలుచేయాలని అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే సంబంధిత సిబ్బందిపై కఠినచర్యలు తప్పవని డిఆర్డిఓ కౌసల్యాదేవి వివోఏలను హెచ్చరించారు. గురువారం వరంగల్ జిల్లా డిఆర్డిఏ కార్యాలయంలో స్త్రీనిధిబకాయి వివోల వివోఏలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించగా డిఆర్డిఓ కౌసల్యా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కొరకు స్త్రీనిధి ద్వారా పొందిన రుణాలను సకాలంలోచెల్లించాలని లేనిపక్షంలో సంబంధిత సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. వివో ఏలు నెలసరి సమావేశాలకు విధిగా హాజరై, క్రమం తప్పని పొదుపులో అప్పులు వసూలు చేసి సమావేశంలోనే అప్పుచెల్లింపులతోపాటు పుస్తకం నిర్వహణ జరిగేలా చూడాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లోకోస్ డేటా ఎంట్రీ లక్పతి దిది ఆప్‌లో ఆజీవిక రిజిస్టర్ నమోదును రెండురోజుల్లో పూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, డీపీఎంలు మునగాల దయాకర్, అనిత, స్త్రీ నిధి ఆర్ఎం సైదిరెడ్డి, మేనేజర్లు కపిల్, వివో ఏలు ఆకుల స్రవంతి, రమ్య, సుజాత, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

పిఓలు, ఏపీఓలు నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను నిర్వర్తించాలి

నవతెలంగాణ-సుబేదారి



ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో నిష్పక్షపాతంగా పీవోలు, ఏపీవోలు విధులు నిర్వర్తించాలని జిల్లాఅదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విధుల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి,సుధాకర్‌రెడ్డి, రవి ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణలో పిఓలు, ఏపీఓల పాత్ర కీలకమని అన్నారు. పోలింగ్ నిర్వహణ లో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, పిఓలు ఏపీవోలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి



- **హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు రెండు బాక్స్ లను సిద్ధం చేయాలి. ప్రతి రూట్‌కు రెండు బస్సులను ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద తాగునీరు, సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్నిఏర్పాట్లు పూర్తిచేసే విధంగా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బందంతో పాటు ర్యాలీలను, సభలను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బందం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలకోడ్ అమలులో ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, జిల్లా ఖజానాశాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్, ఇతర నోడల్ అధికారుల తో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పబ్లిసిటీతో పనిలేదు, అభివృద్ధే ముఖ్యం : ఎమ్మెల్యే నాయిని

- **ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతీకాలనీ అభివృద్ధి చేస్తా**

నవతెలంగాణ-సుబేదారి



ప్రజా క్షేత్రంలో ప్రజలచేత ఎన్నికైన నాకు ప్రచారంతో పనిలేదు, అభివృద్ధే ప్రధానమనిఎన్నికల నాటికి నా నియోజకవర్గంలో ప్రతీ కాలనీ అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.గురువారం నియోజకవర్గ పరోధిలోని 49వ డివిజన్ రెవెన్యూ కాలనీ, లోటస్‌కాలనీ, ప్రకాశ్‌రెడ్డి, ఇందిరమ్మ కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. అన్నికాలనీల్లో నడుస్తూ నేరుగా ప్రజలతో మాట్లాడారు. డివిజన్‌లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అత్యవసరంగా కాలనీల్లో రోడ్లు, సైడ్‌డ్రైన్ నిర్మాణాల పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రకాష్‌రెడ్డిపేటలో స్థానిక మహిళలు విద్యుత్ స్తంభం సమస్య ఉందని తెలుపగా అధికారుల దృష్టికి తక్షణమే తీసుకువెళ్లామని స్థానిక నాయకులకు సూచించారు. ఇందిరమ్మ కాలనీలో గడిచిన పదేళ్లలో కేవలం కాలనీ పేరు చూసి పట్టించుకున్న నేతలు లేరని స్థానికులు వాపోయారు. ఎమ్మెల్యే వెంటనే స్థానికంగా కావాల్సిన పనులను అంచనాలువేసి తీసుకురావాలని స్థానిక నాయకులకు తెలిపారు. అనంతరం స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై కాంగ్రెస్‌పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ కార్యకర్తల బాగోగులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ నాయకులు చూసుకోవాలని కోరారు.

ప్రతిపక్ష పార్టీ నేతలు డివిజన్ లలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. డివిజన్‌లలో నాయకులు ఐక్యతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ నాయకులు రఘుపల్ రెడ్డి, రాజు, కరణ్, ఎమ్.ఎ.సమద్, సతీష్ష, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల విస్తరణే రౌతు మనోహర్‌కు నిజమైన నివాళి



నవతెలంగాణ-పరకాల

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి**

ప్రజా ఉద్యమాలకు విస్తరణే లక్ష్యంగా రౌతు మనోహర్ పని చేశారని ఆయన ఆశ సాధన కోసం ప్రతీఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) నాయకులు అమరుడు రౌతు మనోహర్ 4వ వర్ధంతి గురువారం పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి, సీపీఐ(ఎం) పరకాల డివిజన్ నిర్మాణ బాధ్యులు దొగ్గెల తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణంలో ప్రజా ఉద్యమాల నిర్మాణం కోసం రౌతు మనోహర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సహచరి మధురమ్మ, కుమారులు రౌతు రమేష్, డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, రౌతు శ్రీరాములు, డాక్టర్ అజయ్, కుమార్తెలు సీపీఐ(ఎం) జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ ప్రజా సంఘాలు పాల్గొని మనోహర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో మనోహర్ పాత్ర మరువలేనిదన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందించే గుణంఅయనదని, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మనోహర్ ఆశయ స్ఫూర్తితో నేటి యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జీవనంలో, మరణంలో ఆదర్శంగా నిలిచిన మనోహర్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకున్నా ఆయన కోరుకున్న నవసమాజ నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు వ్యాపారమైన నేటి రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండాకోసం పాటుపడిన మనోహర్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడమే మనోహర్‌కు నిజమైన నివాళి అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్‌లు దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం పరితపించే నాయకుడు కేసీఆర్

- **ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కెసిఆర్ పాలన స్వర్ణ యుగం కెసిఆర్ మౌన చంద్రబాబు వైఎస్ఆర్ కు తెలుసు తెలంగాణ కోసం పరితపించే నాయకుడు కేసీఆర్ శాసనమండలి పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం హనంకొండ బాలసముద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నాయకుల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూకాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిబీసీల కోసం నిబద్ధతతో ఆలోచనలు చేసిన నాయకుడు కేసీఆర్‌బీసీల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంబీసీలకు కుల గణన, 42శాతం రిజర్వేషన్ పై చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, నెరవేర్చలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు, నిధులు ఎక్కడినుండి వస్తాయో అనే అనుమానాలు నుంచి ఏడాది కాలంలోనే ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే దిశగా అన్ని సమస్యలు పరిష్కరించారు. కేసీఆర్ కడియం శ్రీహరి నీకు డిప్యూటీ సీఎం పదవి ఇక్కడున్నటువంటి ప్రజల వల్లనే వచ్చిందని, కానీ ఏ పార్టీ పచ్చగా ఉంటే ఆ పార్టీలోకి నీవు,రేవంత్ రెడ్డి వెళ్లి అక్కడ వెళ్తారు. కాళోజీ కళా క్షేత్రం విషయమై కవులు, రచయితలు, కళాకారులు వచ్చి నన్ను కలిశారు. వారికి న్యాయం జరిగేలా, కళాకారులచే సమావేశం నిర్వహించి, కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తాం, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లో ఎండగట్టాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గట్టిగా గుణపాఠం వచ్చేలా బుద్ధి చెప్తాం అన్నారు.

ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, మేకల బాబురావు, కేశవబోయిన అరుణా శ్రవణ్ కుమార్, వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నయీముద్దీన్, సుంచు కృష్ణ, షఫీ, రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

ఐనవోలు : మండల కేంద్రంలో ఇటీవల కత్తుల బిక్షపతి మృతిచెందగా మల్లికార్జున యాదవ యూత్‌పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లబెట్ట రాజు, జీ ఎం పీఎస్ నల్లబెట్ట చిన్న రాజుయాదవ్, కత్తులరమేష్, ఉడు త అశోక్, కత్తుల రాజు, ఉడుత రాజశేఖర్, నల్లబెట్ట రాజకుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భరోసాకోసం రైతులకు తప్పని ఎదురు చూపు

నడికుడ : పంట పెట్టుబడి సహాయం కోసం ప్రభుత్వం అందించే రైతు భరోసా కోసం రైతన్నలకు ఎదురుచూపులు తప్పడం లేదని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా సక్రమంగా అందించిన దాఖలాలు లేవని అందరికీ సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

దండం పెడతాం హద్దులు ఏర్పాటు వద్దు

- గ్రీన్ ఫీల్డ్ హైవేలో ధరలు నిర్ణయించాకే హద్దులు నిర్ణయించండి
- పోలీసు బలగాలతో హద్దులు నిర్ణయిస్తున్న అధికారులు
- రైతులకు న్యాయం చేస్తాం : ఏసీపీ సతీష్ కుమార్



నవతెలంగాణ-శాయంపేట

దండంపెడతాం మా భూములకు ధర నిర్ణయించాకే హద్దులు నిర్ణయించాలని రైతులు అధికారులను వేడుకున్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సేకరించే భూములకు బుధవారం పోలీసు బలగాలతో అధికారులు చేరుకొని హద్దులు నిర్ణయిస్తుండగా రైతులు అడ్డుకొని తమ భూములకు ధర నిర్ణయించాకే హద్దు నిర్ణయించాలని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా రైతులు వలుగుల ప్రభాకర్, రాజకొమురయ్య, కుమారస్వామి, సురేందర్, నాగభూషణం, స్వామి, కృష్ణమూర్తి, రాజేశం , ముల్తి లింగంలు మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో 12 మంది రైతుల భూములు పోతున్నాయని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా భూముల్లో తహసిల్దార్ పోలీసుబలగాలతో హద్దులు నిర్ణయించడం సరికాదన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేలో తాము భూములు కోల్పోయి నష్టపోతున్నామని తమ భూములకు ధర నిర్ణయించాకే మా భూములలో హద్దులు నిర్ణయించాలని కోరారు. మా భూములకు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరలు నిర్ణయించి హద్దులు ఏర్పాటుచేయాలని అధికారులు, పోలీసులకు దండం పెట్టి వేడుకున్నారు. దీంతో ఎస్ఐ రమేష్, పరకాల ఏసీపీ సతీష్‌కుమార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి రైతులతో మాట్లాడించారు. అధికారులు నిర్ణయిస్తున్న హద్దులను అడ్డుకోవద్దని రైతులకు న్యాయం జరిగేల తాను చూస్తానని ఏసీపీ తెలుపడంతో రైతులు ఆందోళనను విరమించారు.

పోలింగ్ కేంద్రాల జాబితా అందజేత



నవతెలంగాణ-సుబేదారి

రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ఎన్నికల నిర్వహణలో సహకరించాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 631 పోలింగ్ కేంద్రాలు, 3,72,646 మంది ఓటర్లు ఉన్నారని, పురుషులు181722 , మహిళలు190872 మంది, ఇతరులు 2 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇ.వి శ్రీనివాస్ రావు, నేహాల్, బిఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిజెపి నిశాంత్, వైసిపి రజినికాంత్, టిడిపి నుంచి లక్ష్మణ్, అధికారులు పాల్గొన్నారు.

21 నుండి వరంగల్ నిట్‌లో క్రీడోత్సవాలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 21 నుండి 23 వరకు ఆల్ ఇండియా ఇంటర్ ఎన్ఐటి టోర్నమెంట్ 2025ను నిట్ వరంగల్ నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 22 ఎన్ఐటీల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ బ్రోచర్‌ను నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి గురువారం విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసచార్య, స్పోర్ట్స్ సెంటర్ హెడ్ ప్రొఫెసర్ పి.రవికుమార్, ప్రొఫెసర్ డివిఎస్ఎస్.శివశర్మ, డాక్టర్ పి.ప్రశాంత్, ఎస్ఏఎస్ ఆఫీసర్ డాక్టర్ డి.హరి హాజరయ్యారు. ఈ క్రీడోత్సవాల్లో 22 ఎన్ఐటిల నుండి వాలీబాల్, యోగ, హ్యాండ్‌బాల్ విభాగాలలో 800 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. ఈపోటీల నిర్వహణకు ప్రత్యేక పరిశీలకుడు ఎన్ఐటి పుదుచ్చేరి సీనియర్ ఎస్ఏఎస్.ఆఫీసర్ డాక్టర్ ఎస్.బాబును టోర్న మెంట్ న్యూట్రల్ ఆబ్జర్వర్‌గా నియమించారు. విద్యార్థి ప్రతినిధులు స్పోర్ట్స్ సెక్రటరీ అతర్వ దేశ్‌పాండే, స్పోర్ట్స్ జాయింట్ సెక్రటరీ శుభంగి ఠాకూర్ , కోర్ టీమ్ సభ్యులు హర్షిత సజ్జన్, అక్షత్ గుప్తా, భవిక్ జైన్ పాల్గొన్నారు.

నేడు దిలీప్ రాజు ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నేడు గాంధీభవన్‌లో వరంగల్ అర్బన్ జిల్లాయూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా దిలీప్‌రాజు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా యూత్ నాయకులు జిల్లా నుండి భారీగా తరలిరావాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తనయుడు దిలీప్ రాజు వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడి యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో భారీ మెజారిటీని సాధించి నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

తండ్రికి తగ్గ తనయుడుగా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వారు మును ముందు ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలని కోరారు.

విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

క్రమం తప్పక విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, డిఆర్డీఓ, మహిళా వయోవ ద్ధుల సంక్షేమ శాఖ, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కెజిబివి పాఠశాలల సం క్షేమశాఖ అధికారులు, పౌర సరఫరాల సంస్థ డీఎం, చౌక ధరల దుకాణాల అధ్యక్షుడు తదితరులతో జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాలు, ప్ర భుత్వ పాఠశాలాల్లో మధ్యాహ్న భోజన నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అధికారులు మండల ప్రత్యేక అధికారులు తని ఖీలు నిర్వహిస్తూ నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ఏదైనా అక్రమ చర్యలు గమనిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కాటారం, భూపా లపల్లి డివిజన్లలో విజిలెన్స్ టీములు ఏర్పాటు చేయాలన్నారు. రేషన్ దుకా ణాల్లో నిత్యావసర వస్తువులు సరఫరాను పర్యవేక్షణ చేసేందుకు టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే బియ్యంలో నాణ్యతను పరిశీలించాలని అన్నారు. సామాన్లు భద్రపరుచు స్టోర్ రూము, వంట శాలలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, పౌరసరఫ రాల అధికారి శ్రీనాథ్, డీఆర్డిఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ డిఎమ్ రా ములు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఎస్టి గురుకుల పర్యవేక్షణ అధికారి జీవరత్నం, డీలర్ల సంఘం ప్రెసిడెంట్ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల విధులు కీలకం : డీపీఓ నారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారుల విధులు కీలకమని జిల్లా పంచాయతి అధికారి నారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి, కాటారం డివి జన్లకు సంబంధించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి డీపీఓ నారాయణరావు, మాస్టర్ ట్రైనర్లచే ఆర్వోలు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల యొక్క విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు వివరిం చారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిం చేందుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని తెలిపారు. నోటి ఫికేషన్ జారీ చేసిన రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కో సం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని తెలి పారు. రోజు వారి రిపోర్టును పంపించాలని స్పష్టం చేశారు. వెబ్ సైట్లో అభ్య ర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని ఆర్ఓ డైరీలో రాయాలని తెలిపారు.



పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులు నిల్?

● పర్యవేక్షణ చేయాలంటున్న ప్రజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని పాత రుద్రారం 6వ వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రము-12లో విద్యార్థులు, చిన్నారులు లేక వేలవేలబోయాయి.గురువారం నవ తెలంగాణ పరిశీలించగా ప్రాథమిక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు చేరవా ణిలో మునిగిపోయారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్, ఆయా,చిన్నారులు ఎవరు లేరు.దీంతో పాఠశాల,అంగన్ వాడి కేంద్రం మూతపడతాయోని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సంబంధించిన మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి పాఠశాలలో, అంగన్ వాడి కేంద్రంలో విద్యా ర్థులు వచ్చేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విష యంపై మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబును వివరణ కోరగా పాఠశాలపై పర్యవేక్షణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం రాబోవు మండల ప్రాదేశిక నియోజకవర్గం, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు రూపొందించిన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబి తాలను ప్రకటించారు. దీనిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష స మావేశం నిర్వహించారు. ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను అన్ని గ్రామ పంచాయతీలలో ఫిబ్రవరి 11న ప్రకటించడం జరిగిందని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే రేపటిలోగా లిఖితపూర్వకంగా సంబంధిత గ్రామపంచాయతీల కార్యదర్శిలకు అందజే యాలన్నారు. అభ్యంతరాలను స్వీకరించి ఫిబ్రవరి 15న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. బీజేపీ తరపున రామిశెట్టి మనోజ్, ఏ శ్రీధర్, బీఆర్ఎస్ తరఫున ఎండీ అలీమ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ తరపున అసరార్ ఖురేషి, బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు పాల్గొన్నారు,

ముసాయిదా జాబితాపై సమావేశం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో గురువారం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో ఎల్ భాస్కర్ సమావేశమయ్యారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంల ముసాయిదా జాబితాపై చర్చించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలని సూచించారు.

అసంక్రమిత వ్యాధుల పట్ల సమీక్ష

నవతెలంగాణ-కాళేశ్వరం



కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అసంక్రమిత వ్యాధులపై డిప్యూటీ డీఎంహెచ్ఓ రవి రాథోడ్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత సమక్షంలో కమ్యూనికేబుల్ డిసి సెస్, యన్‌సిడి, అబాకార్డ్స్ జనరేషన్, అన్ని నేషనల్ ప్రోగ్రామ్స్ గురించి యంఎల్‌హెచ్‌పి డాక్టర్స్, సూపర్ వైజర్స్, స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. డీపీకోఆర్డినేటర్ మురళీధర్ రెడ్డి, ఎన్‌సిడి టెక్నీషియన్ విజయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎంపీటీసీ

నవతెలంగాణ-కాళేశ్వరం

యువత క్రీడలో రాణించాలని కాళేశ్వరం మాజీ ఎంపిటిసి రేవెల్లి మమ తనాగరాజు అన్నారు. కాళేశ్వరంలో బందల రాజేశ్వరి జ్ఞాపకార్థం జరుగు తున్న క్రికెట్ పోటీలను గురువారం ప్రారంబించారు. అనంతరం క్రికెట్ టీమ్ లు అన్నారం, కాళేశ్వరం టీమ్ సభ్యులతో పరిచయం చేసుకొని మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించి అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. రాబోయే రాజకీయాల్లో కూడా యువత ముందుండి నడిపించాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మెంగాని అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, నాయకులు సత్యనారాయణ మధుసూదన్, మాజీ ఆలయ ధర్మకర్త అడప సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత : ఎస్ఐ ఎ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలం లోని మొద్దులగూడెం శివారు గురువారం అధికారుల ఉత్తర్వుల మేరకు పెట్రోలింగ్ చేపట్టారు. గుండాల నుండి మొద్దులగూడెం వైపు వస్తున్న లారీలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం బారీగా పట్టుకున్నట్లు ఎస్ఐ ఏ కమలాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... సిబ్బందితో కలిసి మొద్దుల గూడెం శివారులో గురువారం పెట్రోలింగ్ చేశారు. గోధుమ రంగు బస్తాలతో నిండి ఉన్న లారీని తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించడంతో లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా 300 క్వింటాళ్ల 60 కిలోల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నామని చెప్పటా అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన అల్లూరి శీనుగా గుర్తించి ఆరా తీశారు. ఖమ్మం జిల్లా మంగళగూడెంకు చెందిన నర్రా పెద్దులు కు చెందిన బియ్యమని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా చుట్టుపక్కల గ్రామాల నుండి పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు కొని మహారాష్ట్రలోని నాగపూర్ లో ఎక్కువ ధరకు అమ్ముతామని తెలిపాడు. కాగా పట్టుకున్న పీడీఎస్ బియ్యం విలువ సుమారుగా రూ.6,01,200 ఉంటుందని, వాటిని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మేడారానికి సందర్శకుల తాకిడి





● కిటకిటలాడుతున్న వనదేవతల గద్దెల ప్రాంతాలు

● అధికారుల అంచనా 5లక్షలమంది !

నవతెలంగాణ - ములుగు

మినీ మేడారం జాతర సందర్భంగా జిల్లాలో జరుగు తున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటికిటిలాడుతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులను గద్దెల ప్రాంతాలపైకి దేవాదాయశాఖ అ ధికారులు అనుమతి ఇస్తుండడంతో భక్తుల సంతోషానికి అ వధులు లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదు. ఈ నెల 12 నుండి మినీ మేడారం జాతరను పురస్కరించుకొని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాలలోని వనదేవతల గద్దెల ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. దీంతో జాతరలో సమస్యలు లేకుండా కొనసాగుతు న్నాయి. మేడారం గ్రామంలోని గద్దెల ప్రాంతంలో భక్తులు వడదెబ్బకు గురి కాకుండా చలువ పందిర్లు ఏర్పాటు చేయ డంతో పాటు గద్దెల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక మ్యాట్లను ఏర్పాటు చేశారు. జంపన్న వాగులో నీటి ప్రవాహం లేకు న్నప్పటికీ భక్తులు పుణ్యా స్నానాలు ఆచరించడానికి ప్రత్యేక నల్లాలు ఏర్పాటు చేయడంతో పుణ్యస్నాలను ఆచరిస్తున్నారు. మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారు. మేడారం గ్రామానికి నలువైపులా దాదాపు మూడు కిలోమీటర్ల మేర పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నారు. గద్దెల ప్రాంతాలలో తొక్కిసలాట జరగకుండా చూస్తున్నారు. 12న ప్రారంభమైన మినీ మేడారం జాతరలు ఈనెల 15 తో ముగియనున్నాయి. కాగా గురువారం రెండో రోజు సందర్శకుల తాకిడి ఎక్కువైందని, ఇప్పటి వరకు దాదాపు 5లక్షలమంది వనదేవతలను సందర్శించినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. మేడారం గ్రామంలో దాదాపు రూ.5 కోట్ల 30లక్షలతో పలు పనులు చేపట్టగా, ఐలాపూర్, కొం డాయి, మల్యాల గ్రామాలలో లక్షల రూపాయలతో పను లను చేపట్టగా జిల్లా కలెక్టర్ దివాకర జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి పనులు పూర్తి చేయించారు.



బయ్యక్కపేట్‌లో ఘనంగా సమ్మక్క జాతర

● వనం నుంచి జనం మధ్యకు సమ్మక్క ఆగమనం

● మంత్రి సీతక్క ప్రత్యేక దర్శనం

● చంద వంశీయులు పూజారులు

నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జా తర అయిన మినీ మేడారం జాతరలో భాగంగా గురు వారం సమ్మక్క వనదేవత పుట్టిన ఊరు అయినా (పుట్టు పూర్వ) బయ్యక్కపెట్ గ్రామంలో చంద వంశీయులు తలప తులు ఘనంగా నిర్వహించారు. దేవుని గుట్ట నుండి సమ్మ క్కను కుంకుమ భరిణి రూపంలో సమ్మక్కను తీసుకొని, ఆ దివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం దేవుని గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి గద్దెల పైకి తీసుకొచ్చి ప్రతిష్టించారు. సమ్మక్క వనదేవతను ఆడబిడ్డలు గా కొలిచే చందవంశీలు సమ్మక్క పూజారులు, వడ్డెలు ప్ర తిష్టాపించారు. సమ్మక్కకు సందర్శకులు, గ్రామస్తులు గ్రా మ పెద్దలు స్వాగతం పలికారు. భారీ బందోబస్తు మధ్య ఆదివాసీలు సమ్మక్క పూజారు వడ్డలు వనదేవత సమ్మ క్కనం గద్దెలపైకి చేర్చారు. బయ్యక్కపేటలోని మినీ జాతర లో సమ్మక్క జాతర ఘట్టాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దేవుని గుట్ట నుంచి బయ్యక్కపెట్ లో గద్దెలపై ప్రతిష్టాపించే ఆదివాసీ జాతర ప్రధాన ఘట్టం ఉద్విఘ్నంగా సాగింది. శివసత్తులు పూనకాలతో ఊగారు. ముక్కుల కోసం తెచ్చుకున్న ఒడి బియ్యాన్ని దారిలో స మ్మక్క రూపంపై వెదజల్లారు. అనంతరం పూజాలు సమ్మ క్కను గద్దెపైకి చేర్చారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మొదట బయ్యక్కపేట చందవంశీలు తల పతులు, గ్రామస్తులు మొక్కలు చెల్లించుకున్నారు. మినీ జాతర 15 వరకు జరుగుతుందని, భక్తులు వచ్చి దర్శనం చేసుకుని వెళ్లాలని పూజారులు కోరారు.



మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు

మినీ జాతరలో భాగంగా సమ్మక్క వనదేవత పుట్టిన ఊరైన బయక్కపేటలో చంద్రవంశీలు తళపతు నిర్వహించే సమ్మక్క జాతరకు గురువారం మంత్ర సీతక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క వన దేవత ప్రసా దం అందిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పూజారులు చందవంశీయులు తలపతులు చంద గోపాల్ రావు, చందా రఘుపతిరావు, చంద కళ్యాణ్, చంద పరమయ్య, గణేష్, వెంకటేశ్వర్లు, వడ్డెలు చలమయ్య కృష్ణారావు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.





పిల్లలకు గుడ్లు, బాదం మిల్క్ అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం మినీ జాతర లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు ఉడకబెట్టిన గుడ్లు, బాదం మిల్క్, కురుకురేలు, బాలామృతం పంపిణీ చేశారు. గురువారం కూడా మినీ జాతరలో ఉన్న చిన్న పిల్లలు ఎండ దెబ్బకు గురి కాకుండా పౌష్టికాహారాన్ని అందించారు. తాడ్వాయి ప్రాజెక్ట్ ఇన్చార్జి సిడిపిఓ విజయ, సూపర్వైజర్లు రమా శారద సోషల్ వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దొంగల హల్ చల్

నవతెలంగాణ - ములుగు

మినీ మేడారం జాతరలో దొంగలు గురువారం హల్చల్ చేశారు. ఓమహిళ మెడలో పుస్తెలతాడును దొం గిలించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీ సుల వివరాలు ప్రకారం మేడారం సమ్మక్క గద్దెల మీదికి మొక్కలు చెల్లించడానికి వచ్చిన మహిళ మెడలో నుండి గుర్తు తెలియని వ్యక్తి నాలుగు తులాల పుస్తెలతాడు దొం గిలించాడు. సిసిఎస్ క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ గాలి రాజ కుమార్, మధు అప్రమత్తమై దొంగను పట్టుకున్నారు. దర్శ నానికి వచ్చిన సోల్తి పుష్పమ్మ పర్వతగిరి మండలం రోల్కల్ గ్రామానికి చెందిన మహిళ కుటుంబ సమేతంగా దర్శనం కోసం వచ్చింది. సమ్మక్క తల్లి వద్ద ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడును దొంగలు చోరీ చేయగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. అనతరం ఉన్నాతాధికా రుల చేత మీదుగా కుటుంబ సభ్యుల ముందు బాధితు రాళికి అందజేశారు. విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవ హరించి దొంగలను పట్టుకున్న కానిస్టేబుల్ రాజ్ కుమార్, మధును ఉన్నతాధికారులు అభినందించారు.

ఉచిత వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ- ములుగు

తాడ్వాయి మండలం కేంద్రంలో గల మినీ మేడారం లో భూక్య జంపన్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు విషయాన్ని గ్రహించిన భూక్య జంపన్న గత రెండు రోజుల నుండి 800 వాటర్ బాటిల్‌లు దాహంతో ఉన్న ప్ర జలకు అందచేశారు. సిబ్బందికి కూల్‌డ్రింక్ కూడా అందచేశారు. అలాగే భూక్య జంపన్న మానవత్వం చాటుకున్నారు. బీఆ ర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, నార్లాపూ ర్ సర్పంచ్ సిద్ధబోయిన చిన్నక్క, శివరాజ్, ఉప సర్పంచ్ అజ్మీర రతన్సింగ్, రైతు కమిటీ అధ్యక్షులు నల్లమొక్క లక్ష్మి సమ్మయ్య, కమిటీ సభ్యులు ఎడవల్లి మధుసూధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేయాలి : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికు డిలా పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీసాయి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షత జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, తన గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో చిట్యాల మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనరసింహా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, చిట్యాల మార్కెట్ వైస్ ఛైర్మన్ ఎండి రఫీ, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము,టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, నాయకులు తక్కలపల్లి రాజు, లింగారవు,సుదర్శన్ గౌడ్, రవీందర్,పున్నం చందర్ రావ్, రాజేశ్వర్ రావు, అశోక్, శివారెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,స్వామి వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

● నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా గైడ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్

● ఎస్ఎఫ్ఐ జిల్లా 4వ మహాసభలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గైడ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాయులు రజనీకాంత్ డిమాండ్ చేశా రు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేం ద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా 4వ మహా సభలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరిం చాలని తెలిపారు. దేశంలో మూడవసారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం విద్యారంగానికి అధిక శా తం నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తుం దని అన్నారు. బీజేపీ తీసుకు వస్తున్న నూతన జాతీ య విద్యావిధానాన్ని రద్దు చేయాలని అన్నారు. విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయిస్తే ఎలాంటి సమస్యలు తలెత్తవన్నారు. బిజెపి ప్రభు త్వం మాత్రం విద్యారంగాన్ని తుంగలో తొక్కుతూ మతసామరస్యాన్ని, మత భావజాలాన్ని విద్యలోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లను నిర్ణయించే అధికారం కేంద్రానికి ఉండాలనే అంశంపై దేశ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయని అన్నా రు. యూజీసీ నివేదికను వెనక్కి తీసుకోవాలని తెలి పారు. రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరి స్తుందని మండిపడ్డారు. విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి 17 శాతం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేటి వరకు విద్యా శాఖ మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

గద్దెల చెంతకు నాగులమ్మ, గోవిందరాజులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



మండలంలోని కొండాయి గ్రామంలోని సమీప అడవిలో నుంచి కంకవ నాన్ని డప్పుచప్పుళ్ల మధ్య గోవిందరాజుల పూజారులు దబ్బగట్ల గోవర్ధన్, దబ్బ గట్ల రాజారంతోపాటు వడ్డెలు ఆదివాసీ సంప్రదాయంగా గ్రామంలో ఊరేగిం పుగా తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టించారు. గురువారం ఉదయం గద్దెలపై వనం ను ప్రతిష్టించగా ఇదే రోజు సాయంత్రం దేవరగుట్ట నుంచి గోవిందరాజులు, నాగులమ్మను దూపం వేస్తూ గజ్జెల చప్పుడుతో తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిం చారు. గోవిందరాజులు, నాగులమ్మ గుట్ట దిగడంతో భక్తులు ఎదురెల్లి మొక్కులు చెల్లించారు. వడ్డెలను వలంటీర్లు, దబ్బగట్ల కులస్తులు పైకి ఎత్తుకొని నీటిని దాటించారు. దీంతో కొండాయి గ్రామంలోని గద్దెలపై గోవిందరాజులు, నాగుల మ్మ, సారలమ్మ కొలువై ఉన్నారు. దీంతో పెద్ద ఎత్తున ప్రజలు చేరుకొని మొ క్కులు చెల్లించారు. ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి మేడారం వెళ్తున్న భక్తులు ముందుగా ఈ దేవతలను దర్శించుకోవడానికి రావడంతో కొండాయి గ్రామం జనసంద్రంగా మారింది.



మిర్చి రైతులను ఆదుకోవాలి

● క్వింటాల్ మిర్చికి రూ.25,000 మద్దతు ధర నిర్ణయించాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం

మిర్చి రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని మిర్చి పంటకు క్వింటాకు రూ.25వేలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర నాఫెడ్, మార్క్‌ఫెడ్ సం స్థల ద్వారా మిర్చి పంటను కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యు లు సూడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆలుబాక గ్రామపంచాయతీ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్చి సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మిర్చి పంటకు తామర పురుగు తెగుళ్లతో తీవ్ర నష్టం జరిగిందన్నారు. గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆర్థి కంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో మిర్చి ధర రూ.12 వేలు మాత్రమే పలుకుతుందని అన్నారు. రైతులకు ఎకరానికి రూ.2లక్షల నుంచి రూ.3లక్షల పెట్టుబడులు అవుతున్నాయని అన్నారు. దీంతో అప్పుల భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో రైతులకు భరోసా కింద రుణమాఫీలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ.. జిల్లాలో తునికాకు టెండర్లు వెంటనే పిలవాలని, లేదంటే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవైపు తునికాకు ప్రూనింగ్ దాటిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్లు పిలవకుండా లక్షలాదిమంది పేదలకు కోల్పోయే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఫారెస్ట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల నాయకులు ఇరుప శీను, రౌతు నరసింహారావు, సోలం రంగయ్య గంగి నబోయిన కృష్ణ, కొరసా వీరవేణి, పి కృష్ణ, రాంబాబు, మడకం చంద్రరావు కురుసం మల్లయ్య తోటపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం.... ఏపీఎంకు షోకాజ్ నోటీస్ జారీ ?

● డబ్ల్యూడిసి నిధుల పంపిణీలో అలస్యమే కారణమా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల శ్రీలక్ష్మీ సమాఖ్య స్వశక్తి సంఘంలోని పేద మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం డబ్ల్యూడిసి నిధుల ద్వారా 2022-23 జులై లో రూ.1.79 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులను మూడు నెలలలోపు స్వశక్తి మహిళ సంఘాలను వడ్డీలేని రుణాలు మంజూరు చేసి వారిచే గెదల కొనుగోలు, కిరాణ దుకాణాలు తదితర కుటీర పరిశ్రమలను స్థాపించేలా పంపిణీ చేయాలి. కానీ, మండల ఏపీఎం కమల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు భూపాలపల్లి డిఆర్డీఓ నరేశ్ ఇటీవల షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిసింది. మొత్తం నిధులు మం డలంలోని పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, గాదంపల్లి, శాత్రజ్‌పల్లి, నాచారం, తాడిచెర్ల గ్రామాల నిరుపేద స్వశక్తి మహిళలకు ఇవ్వాల్సి ఉండగా కేవలం చిన్నతూండ్ల, గాదంపల్లి గ్రామాలకు దాదాపు రూ.40 లక్షలు మాత్రమే ఇచ్చి, మిగతా రూ.1.39 కోట్ల నిధులు మూలన ములిగేలా చేసింది. ఈ నేపథ్యంలో షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిసింది. అయితే ఈనెల 8వరకు ఉన్నతాధికారులకు వివరణ ఇయ్యాల్సిన ఏపీఎం వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.

వైద్యులు అందుబాటులో ఉండాలి

- రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందించాలి
- ఎంసీహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ 24 గంటలు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ ఆదేశించారు. గురువారం జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీచేశారు.ముందుగా సదరం క్యాంప్ నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, రోగులతో మాట్లాడారు. రోగులను క్రమ పద్ధతిలో వారికి కేటాయించిన సీట్లలోనే కూర్చోబెట్టి పిలవాలని సదరం నిర్వాహకులకు సూచించారు. చర్మ వ్యాధి సోకిన సంవత్సరంన్నర పాప శంకరపల్లి రన్వితను కలెక్టర్ పలకరించారు. మెరుగైన వైద్యమందిస్తామన్నారు. ఆసుపత్రినిఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. డాక్టర్ అనురాధతో కలిసి వివిధ రకాల సర్జరీలు చేయించుకున్న స్త్రీ, పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించిరోగుల యోగక్షేమాలు తెలుసుకుని కె షీట్ ను పరిశీలించారు. పెంబర్తికి చెందిన సి హెచ్.వెంకటమ్మ, వెల్దండ కు చెందిన నాగమ్మ లు స్పందిస్తూ డాక్టర్‌లు అందుబాటులోనే ఉంటున్నారని, సకాలంలో వైద్యం అందిస్తున్నారని, భోజనం బాగుందని, ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. కంటి వైద్య విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. సిటీస్కాన్‌ను, లిఫ్ట్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డాక్టర్‌లు కేశవనాథ్, అశోక్, కంటి వైద్య డాక్టర్ . సజన్ కుమార్, సిబ్బంది, ఖాజా ఫాష తదితరులున్నారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు జనగామ జిల్లాకు ఈ గడ్డ పై జన్మించిన తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్, కార్యదర్శి బాయికాడ ఈశ్వరయ్యగౌడ్‌లు కోరారు. జనగామ మండలం పెంబర్తి గ్రామంలో తెలంగాణ జాగతి రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితతో కలసి గురువారం వారు సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చినహామీ మేరకు జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని, అదే విధంగా హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి మహిళ విభాగం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చిమడ్ల మానస గౌడ్, సంఘం రాష్ట్ర నాయకురాలు బత్తిని కీర్తి లత గౌడ్, నాయకులు అంబాల సంపత్‌గౌడ్, పెంబర్తి గౌడసంఘం నాయకులు బాల రాజుగౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, సత్తయ్య గౌడ్, పాండరిగౌడ్, మాజీ ఎంపీటీసీ అంబాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్, ఆదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ డైరీ, క్యాలెండర్ గురువారం పాలకుర్తిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న మాట్లాడుతూ బిల్డింగ్ కార్మికులు డైరీని తప్పకుండా వినియోగించుకోవాలని మన సంఘం క్యాలెండర్ మన ఇంట్లో తప్పకుండా వాడు కోవాలన్నారు. లేబర్ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చే సంక్షేమ పథకాలను వర్తింప చేసుకోవాలని కోరారు . ప్రతి కార్మికుడు లేబర్‌కార్డును పొందివుండాలన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న బిల్డింగ్ కార్మికులందరినీ సిఐటియు జెండా కింద ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటం నిర్వహించాలని, హక్కులను సాధించే విధంగా ప్రయత్నం కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంద సంపత్, కార్యదర్శి ఎడ్ల బిక్షపతి, ఉపాధ్యక్షులు మంద బాబు, గౌరవ అధ్యక్షులు చిక్కుడు మల్లయ్య, కార్యవర్గ సభ్యులు మునిగం అనిల్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, నారబోయిన యాదగిరి, సాదుల ఎల్లస్వామి, లింగస్వామి, గుండమల్లి చంద్రుడు, బెజ్జం నరసయ్య, గుగ్గిళ్ళ భాస్కర్, గుగ్గిళ్ళ నాగరాజు, మంద అశోక్, గుండె అనిల్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థి దశ నుండే ఆంగ్లభాషపై దృష్టిసారించాలి

- మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థి దశ నుండి విద్యార్థిని విద్యార్థులు ఆంగ్ల భాషపై దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. ఆంగ్లభాష దినోత్సవంతోపాటు సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకొని గురువారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు అజ్మీర హతి రామ్ నాయక్ ఆధ్వర్యంలో ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ప్రపంచీకరణ వ్యవస్థలో ప్రస్తుత తరుణంలో ఆంగ్ల భాష సామర్థ్యం పై విద్యార్థిని, విద్యార్థులు పట్టుసాధించాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఆంగ్లభాషపై పట్టు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. స్టోరీ టెల్లింగ్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

డిఆర్డిఓ కౌసల్య దేవి ఏడాది పాలన పూర్తి

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సెర్ప్ సిబ్బంది

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డి ఓ కౌసల్యా దేవి ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా గురువారం జిల్లా కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది కౌసల్యాదేవిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ కంసల్యాదేవి మాట్లాడుతూ సీఈవో దివ్య రంగ రాజన్, కలెక్టర్ సత్య శారదాదేవి ఆదేశాలను పాటించుటకు సమన్వయ సహకారం అందించిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఇదే సంపూర్ణ సహకారాన్ని అందించి భవిష్యత్తులో జిల్లాను అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు దయాకర్, అనిత, భవాని, ఏపీఎంలు ధర్మేందర్ , సుధాకర్,వేణుగోపాల్, జిల్లాలోని వివిధ మండలాల ఏపిఎంలు, సీసీలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా

నవతెలంగాణ-జఫర్‌గడ్



అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. మండలంలోని ఉప్పుగల్లు శివారులోని ఆకేరు పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక ర్యాంపులను పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక అక్రమరవాణా చేస్తే కఠినచర్యలు తప్పవని పేర్కొన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాపై పోలీస్ శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కట్టడికి 100కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పోలీసుల పటిష్టమైన నిఘాఉంటుందని అదేవిధంగా చెక్ పోస్టులు పెడతామని ఆయన తెలిపారు. సిపి వెంట వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య, సిఐ కొమ్మూరి శ్రీనివాసరావు, ఎస్ఐ రాంచరణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ పెట్టుబడిదారులకు అనుకూలం

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-జనగామ

కేంద్ర బడ్జెట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా పేద మధ్యతరగతి ప్రజలకు ప్రతికూలంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు. గురువారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.ప్రకాష్ అధ్యక్షతన సంఘం జనగామ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిదిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించి అనతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా బడ్జెట్ ఉందని ఈ బడ్జెట్‌ను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. రూ.50 లక్షల కోట్లలో దేశ సంపద సృష్టికర్తలైన 58కోట్ల మంది కార్మికులకు కేవలం రూ.3,600 కోట్లు మాత్రమే కేటాయించడం ఏమిటని ? ప్రశ్నించారు. ఒక్కో కార్మికునికి రూ. 109 వస్తాయని, దాంతో కార్మికులను ఏం ఉద్ధరిస్తారు..? అని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాల్లో కోత పెట్టడం దుర్మార్గ చర్య అన్నారు. పన్నులు పెంచి ఆదాయాలు సమాకూర్చుకోవడం ఏంటని నిలదీశారు. బీమారంగమైన ఎల్‌ఐసిలోకి ఎఫ్‌డీఐలను వందశాతం ఆహ్వానించడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి రూ.47 వేల కోట్ల ను సమకూర్చుకోవాలనే కేంద్రం నిర్ణయం దుర్మార్గమని విమర్శించారు.

అంగన్వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజనం, ఆశా, తదితర స్కీమ్లకు బడ్జెట్ పెంచకుండా ఏంఉద్ధరిస్తారని నిలదీశారు. 'జీడీపీలో అత్యధిక వాటా అసంఘటిత రంగం కార్మికుల నుండే వస్తున్నదని, జీడీపీని పెంచే వారికి సామాజిక భద్రత గురించి పట్టదా ? అని ప్రశ్నించారు. కార్మికరంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే నిధులు కేటాయిస్తామని కేంద్రం బెదిరించడం దుర్మార్గమన్నారు. సీఐటీయూ దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతుందని చెప్పారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడతూ ప్రధాని ఆవాసయోజన పథకం కింద పేదలందరికీ ఇండ్లు కట్టిస్తానని చెప్పావుగదా మోడీ..మరి ఈ బడ్జెట్లో గృహనిర్మాణ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించావు ? అని ప్రశ్నించారు. ప్రజలంతా ఇండ్లు లేకుండా ఇబ్బందులు పడుతుంటే రూ.467 కోట్లతో ప్రధాని మోడీకి ఇల్లు అవసరమా..?, రూ.15 వేల కోట్లతో అంబానీ ఇల్లు, వెయ్యి కోట్లతో అదానీ ఇల్లు ఉన్నాయిగదా..? వారికి రాయితీలు, సబ్సిడీలు ఎందుకు..? అంటూ ప్రశ్నించారు. రోజుకురూ.178 ఇస్తే కార్మికులకు సరిపోతుందంట, ఇదెలా సాధ్యం..?, నిత్యావసరాలు భగ్గుమంటున్న ఈ కాలంలో నెలకు రూ.5340లతో బతకడం ఎలా సాధ్యం అవుతుందన్నారు. కూలీలకు ఆ వేతనం చాలంటున్న ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలు ఆ డబ్బులతో బతికి చూపిస్తారా? అంటూ సవాల్‌విసిరారు. ఓవైపు మధ్య తరగతికి పన్ను పరిమితి పెంచామంటూనే మరోవైపు జీఎస్టీల పేరుతో బాదుతున్న తీరును గణాంకాలతో వివరించారు. ప్రపంచంలో పేదలపై అత్యధిక పన్నుల భారాన్ని వేస్తున్నది మోదీ సర్కార్ అని తెలిపారు. దీన్ని గ్రహించి కార్మికులు తిరగబడాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, సిఐటియు జిల్లా అధ్యక, కార్యదర్శులు రాపర్తి రాజు, సంచు విజేందర్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర ఆనందం, నాయకులు అన్నెబోయిన రాజు, గంగరబోయిన మల్లేష్ రాజ్, రాగల్ల అంజయ్య, మంద సంపత్ కుమార్, చింతల బాబు, బొల్లం దయాసాగర్, కర్రీ శంకర్, నానగిరి సోమేశ్, బిక్షపతి, కనకయ్య లక్ష్మి ముని, అనిల్, శ్రీనివాస్, యాదగిరి, సాదులు ఎల్లస్వామి, లింగస్వామిలు పాల్గొన్నారు.

ఆలయాల ఆస్తులను రక్షణకు చర్యలు చేపట్టాలి

- ఆలయ అర్చకులు,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
- దేవాదాయ మంత్రి కొండా సురేఖ అర్చకుల వినతి



నవతెలంగాణ-పాలకుర్తి

దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని ఆలయ అర్చకులు, ఉద్యోగులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కోరారు. గురువారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగ, అర్చకుల జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మలు మాట్లాడుతూ ఆలయాల పేరున ఉన్న భూములను కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక టాస్కోర్సును ఏర్పాటు చేయాలని కోరామన్నారు. దేవాలయాలకు స్థిరమైన ఆదాయ వనరులు సమకూర్చే విధంగా ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. దేవాదాయ శాఖకు ఉపయోగంలో లేని భూములను గుర్తించి మొదటి విడతలో సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి దేవాలయాలకు స్థిరమైన ఆదాయ వనరుగా మార్చే సదుద్దేశంతో చర్యలు చేపట్టాలని కోరామని తెలిపారు. ఆలయాల్లో పని చేసే సిబ్బందికి అర్చకులకు ఒకే రకమైన వేతన విధానాన్ని అమలు పరచాలని కోరామన్నారు. చాలీచాలని వేతనాలతో ఏళ్లతరబడి ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేలా కృషి చేయాలని అన్నారు.

స్పందించిన మంత్రి కొండా సురేఖ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆలయాల పేరున ఉన్న భూములను కాపాడతామని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుండిగల్ ఆనంద్‌శర్మ, అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర ఆస్థాన పంచాంగకర్త డాక్టర్ అవసరాల ప్రసాద శర్మ సిద్ధాంతి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాబోయే స్థానిక సంస్థల, గ్రామపంచాయతీ ఎన్నికలలో పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతీకార్యకర్త, నాయకుడు పని చేయాలని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరారు. డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం జనగామ మండలపార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ గెలుపుకు కషి చేయడంతోపాటు ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సామాన్యులకు అందేలా చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గనిపాక మహిందార్, పాక్స్ చైర్మన్ మహేందర్, రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు చిర్ర సత్యనారాయణ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బానోత్ బస్సీ నాయక్, శీలం కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి శేఖర్, సాదం మధు, అనిల్, మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం, శివరాత్రి కుమార్, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, బనుక ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, చిక్కుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్.వెంకన్న



నవతెలంగాణ-పాలకుర్తి

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 15న జరిగే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్‌వెంకన్న అధికారులను, గిరిజన నాయకులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 15న ఉదయం 9 గంటలకు జరిగే జయంతి వేడుకల సందర్భంగా అధికారులు, ఉత్సావ కమిటీ సభ్యులు, గిరిజన నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్.వెంకన్న మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవంఅన్నారు. రాజకీయాలకతీతంగా జయంతి వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. జయంతి వేడుకల్లో రాజకీయాలకు స్థానం లేదన్నారు. జయంతి వేడుకలసందర్భంగా ఎలాంటి లోపాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. జయంతి వేడుకల వద్ద రాజకీయ పార్టీల రంగులతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదని ఆదేశించారు. రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు.

సేవాలాల్ జయంతి వేడుకలను ఈనెల 15న సేవాలాల్ నిర్మాణ మందిరం వద్ద భోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఐక్యమత్యంగా గిరిజనులు సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం సేవాలాల్ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు పొట్టబత్తుల శ్రీనివాస్, చంద్రమోహన్, శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఐ రాకేష్, ఉత్సాహ కమిటీ సభ్యులు లావుడియా భాస్కర్‌నాయక్, ధారావతు సురేష్ నాయక్, ధారావత్ రాజేష్ నాయక్, డాక్టర్ నరేందర్ పవార్, గుగులోతు కిషన్ నాయక్, లాకావత్ రవినాయక్, భూక్య మల్లేష్, బానోతు మహేందర్, లాకావత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశాలతో కాంగ్రెస్ శ్రేణులు బిజీబిజీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ వేడి రగులుకుంటుంది. నాయకుల సూచనలతో పార్టీ శ్రేణులు ఎక్కడి కక్కడ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేసుకుంటూ బిజీబి జీగా గడుపుతున్నారు. సన్నాహక సమావేశాలతో పాటు చురుకుగా ఉండే కార్యకర్తలను గ్రామపార్టీలకు కార్యనిర్వాహక అధ్యక్షులుగా నియమిస్తున్నారు. ఇప్పటికే ఉన్న గ్రామశాఖల అధ్యక్షులకు వీరు అదనం. గ్రామ శాఖ అధ్యక్షులకు చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీని బలోపేతం చేయడంలో వీరు చురుకుగా వ్యవహరిస్తారుమ కాంగ్రెస్‌లో బహుళ నాయకత్వం సహజం. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు కొదువేమో కానీ నాయకులకు మాత్రం ఎలాంటి లోటు ఉండదనేది రాజకీయ నానుడి. దాదాపు పదేళ్లకు పైగా స్థానిక సంస్థల్లోనూ, గ్రామపంచాయతీలలోను ఆ పార్టీ ప్రాతినిధ్యం చాలా తక్కువ. ద్వితీయ శ్రేణి, కింది శ్రేణి నాయకులు ప్రజా ప్రాతినిధ్య పదవులు లేక కొట్టుమిట్టాడుతు న్నారు. అటువంటి పరిస్థితుల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కానీ గ్రామ పంచాయతీ ఎన్నికలు కానీ వారందరికీ ఎడారిలో ఓయాసిస్సు లాగా గోచరిస్తున్నాయి. నాయకుల ఆశీస్సులను పొంది అందుబాటులో ఉన్న వనరులను కూడగట్టుకొని, కార్యకర్తల, ప్రజల మద్దతుతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుదాం అనుకున్న తరుణంలో వారికి వలస పోటు తలపోటును తలపిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా, నాయకునిగా ఉంటూ మొదటి నుండి ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొంటూ కొనసాగుతున్న నాయకులకు ఇటీవల వలస వచ్చిన నాయకులతో కొంత ఇబ్బంది ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

పది సంవత్సరాలుగా అధికార బీఆర్‌ఎస్‌అనుసరించిన విధా నాలను ఎదుర్కొన్న కార్యకర్తలకు, నాయకులకు పార్టీ పెద్దలు ఎలా న్యాయం చేస్తారోనని గ్రామాల్లో ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. గత సంవత్సరం శాసనసభ ఎన్నికలు ముగిసిన అనంతరం చాలామంది నాయకులు, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ లాంటి ఇతర పార్టీలను వదిలి కాంగ్రెస్ బాట పట్టారు. 2023 సంవత్సరం ఆఖరులో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దాదాపు పది సంవత్సరాల అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారంతా మళ్లీ తిరిగి ఎక్కువ శాతం నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. చాలా రోజులుగా పార్టీలో కొనసాగుతున్నందున అవకాశం కల్పిస్తామని ఇప్పటికే తమకు హామీ లభించినట్లుకొంతమంది నాయకులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. అదే సమయంలో కొత్తగా పార్టీలో చేరిన వారితో ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అని తమకు తామే మదన పడుతున్నారు.

గతంలో ఇలా :...:

గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన స్థానిక, పంచాయతీ ప్రజా ప్రతినిధులకు అప్పటి పాలకులు ఇబ్బందులు సష్టించారు. ఉంటే బిఆర్ఎస్ పార్టీలో చేరాలి లేదంటే పదవుల్లో కొనసాగనివ్వమనే రీతిలో అప్పటి శాసనసభ్యుడు ప్రవర్తించేవారు. ముఖ్యంగా జనగామ మండలం పెంబర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్ వ్యవహారం ఇందుకు చక్కటి ఉదాహరణగా చెబుతారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఆయన పెంబర్తి సర్పంచ్‌గా పోటీ చేసి ఎన్నికయ్యారు. బీఆర్ఎస్‌లో చేరనందుకు అప్పటి శాసనసభ్యులు వెంటపడి ఆయన చెక్‌పవర్‌ను రద్దు చేయించినట్లు ప్రచారంలో ఉంది. దీంతో వీధి లేక అప్పట్లో మనుగడ కోసం బలవంతంగా ఆంజనేయులు గౌడ్ అధికార బీఆర్ఎస్‌లో తన అనుచరులతో చేరిపోయారు. పెంబర్తి ఎంపిటిసి మూల (అంబాల) రవి గౌడ్ పరిస్థితి కూడా ఇందుకు విరుద్ధమేమీ కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో వారంతా తమ సొంత గూటికి చేరుకున్నారు.

ఇటువంటి వారిని వలస పక్షులు అనలేము కదా. వారిని బిఆర్ఎస్ బాధితులుగా పరిగణించి అక్కున చేర్చుకోవలసిన బాధ్యత కాంగ్రెస్‌కు ఉంటుంది. అలాగే ఇంకా చాలామంది సర్పంచ్ లు, ఎంపీటీసీలు అప్పటి శాసనసభ్యుని వత్తిడితో అప్పట్లో గులాబీ జెండా కిందికి వెళ్లారు.

సమన్వయంతోనే పరిష్కారం...

మొదటి నుండి పార్టీ జెండాను మోసిన కార్యకర్తలు, నాయకులు, ఇటీవల వలస వచ్చిన నాయకులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు సాగితే పార్టీ లక్ష్యం నెరవేరుతుంది.జిల్లా,నియోజకవర్గస్థాయి నాయకులు వీరి నడుమ సమన్వయం కోసం కషి సల్పాల్సి ఉంది. వలస వచ్చిన వారందరూ దాదాపు ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారే. అప్పటి అధికార పార్టీ నేత ల వత్తిళ్ళను తట్టుకోలేక అప్పట్లో పార్టీ మారిన వారే. పాత, కొత్త నాయకు లంతా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజలకు అందేందు కు కృషి చేసినప్పుడే స్థానిక సంస్థల, గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రతి నిధులుగా అత్యధికంగా కాంగ్రెస్‌వారు గెలిచేఅవకాశం ఉందని చెబుతున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన చిదురాల అనిత శ్రీనివాస్ దంపతుల కుమార్తె సాయితేజస్విని ని కౌశల్ ప్రణవ్ తో గురువారం మండల కేంద్రంలో గల బందావన్ గార్డెన్ లో, మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన దామెర వసంత సోమయ్య దంపతుల కుమార్తె అఖిల బొమ్మెర గ్రామానికి చెందిన సతీష్ తో మాంగళ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, జిల్లాకు ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి మదర్, చెన్నూరు మాజీ ఉపసర్పంచ్ ఆకారపు ఉపేందర్, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, బీర్రు సోమనారాయణ, పాలకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి, నాయకులు కొమురోజు సోమన్న పెనుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వధువరులను ఆశీర్వదించిన శివకుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పేర్ని వెంకటయ్య లక్ష్మీల కూతురు సహస్ర (నాగమణి), రాము యాదవ్‌ల వివాహానికి కోడూరు శివకుమార్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. శివకుమార్ కి పేర్ని వెంకటయ్య కుటుంబం కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కర్రె చంద్రయ్య, పారుపల్లి రాములు, మల్ల నాగయ్య, పోతరాజు ప్రవీణ్, తాళ్ల వెంకటేశం, పట్నం రాజయ్య, పేర్ని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్ చర్చి పరిసర ప్రాంతాలను పరిశీలించిన తహసిల్దార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



14వ డివిజన్ బాలాజీ నగర్ పరిసర ప్రాంతంలోని చర్చిని గురువారం వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ పరిశీలించారు. బాలాజీ నగర్ లో గత పది సంవత్స రాల నుండి బైబిల్ పెంతకోస్తు చర్చి నిర్వహిస్తుండగా ఇటీవల కొంత మంది కాలనీవాసులు ఇక్కడ చర్చి వద్దని తెలిపారు. దీంతో బాలాజీనగర్ పాస్టర్ల సంఘం ప్రతినిధులు విషయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్,నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. చర్చిని, రోడ్లను పరిశీలించి ఇరువర్గాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే నాగరాజు వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ ను ఆదేశించగా గురువారం ఇక్బాల్ పరిశీలించి ఇరు వర్గాలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ శాఖ అధికారులకు పంపిస్తానని ఇక్బాల్ తెలిపారు.

కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ కాంగ్రెస్ నాయకులు పస్తం శంకర్, ఇనుముల బాబూరావు మామునూరి రవీందర్, సురేష్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని వట్టివాగు సమ్మక్క-సారలమ్మ వనదేవతలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్-ఉమా దంపతులు గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు జాతర నిర్వాహక కమిటీ వాయిద్యాల మధ్య ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో నృత్యాలు చేస్తూ వన దేవతల గద్దెల వద్దకు తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే దంపతులు కూడా ఆదివాసిలతో కలిసి సాంప్రదాయ నృత్యాలను చేసి భక్తులను ఆకట్టుకున్నారు. తదుపరి సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో జాతర కమిటీ నిర్వాహకులు బాధ్యులు పెనక నాగయ్య, దారం సిద్ధు, పూజారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమ కారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక

- నియోజకవర్గ కన్వీనర్ కొమర్రాజు జగదీష్

నవతెలంగాణ-గార్ల:



కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమర్రాజు జగదీష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇళ్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఆర్థికసాయం, రూ.25 వేల పెన్షన్, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర డిమాండ్లను అమలు చేయాలన్నారు. అనంతరం మండల ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా షేక్ జానీమియా, కార్యదర్శిగా బాలబత్తుల నాగచారి, ఉపాధ్యక్షులుగా డి.మల్లిబాబు, సహాయ కార్యదర్శిగా పి.వీరాస్వామి, గౌరవ అధ్యక్షులుగా జడ సత్యనారాయణ, ఎం.శివాజీ,మహిళా మండల అధ్యక్షురాలుగా బాల బత్తుల సునీత, మండల కమిటీ సభ్యులుగా రాజశేఖర్, గణేష్, రుక్మారావు, సతీష్, శీను, ప్రశాంత్,వెంకట్, వనిత, సునీత, మల్సూర్ తదితరులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

నేటితో పీఏసీఎస్, డీసీసీబీల పదవీకాలం పూర్తి..

- కొనసాగింపు కోసం మంత్రికి వినతి
- కాంగ్రెస్‌లో చేరిన మెజార్టీ చైర్మన్లు
- సీఎం వద్ద ఫైల్ వేయిటింగ్..

నవతెలంగాణ-మహబూబాబాద్



పంట కొనుగోలు కేంద్రాలు నిర్వహణ, పంట రుణాలు ఇప్పించడం, చెల్లించడం రైతులకు వెన్నుదన్నుగా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రాథమిక సహకార సంఘాల పదవీ కాలం నేడు(శుక్రవారం)తో ముగియనుంది. దీంతోపాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న తొమ్మిది డీసీసీబీల పదవీకాలం కూడా ముగియనుంది. మెజార్టీ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, తమకు మరో ఆరునెలపాటు పదవులు పొడిగించాలని డీసీసీబీ చైర్మన్లు, ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆశ్రయించారు. ఈమేరకు మంత్రి పేషీలో ఫైల్ తయారు చేసి సీఎం వద్దకు పంపించినట్లు సమాచారం. పీఏసీఎస్, డీసీసీబీలకు పదవీకాలం పొడిగింపు వస్తుందా లేదా అనేది సీఎం రేవంత్ రెడ్డి చేతిలో ఉంది.

● రైతులకు వెన్నుదన్నుగా పీఏసీఎస్‌లు

గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి వెన్నుదన్నుగా పీఏసీఎస్‌లు పనిచేస్తున్నాయి. రైతులకు వేసంగి వానాకాలంలో పంట రుణాలు ఇప్పించడం, రైతాంగానికి స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు ఇప్పించడం పంటల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, వ్యవసాయ పరికరాల పంపిణీ, రైతులకు విత్తనాలు, ఎరువులు రాయితీపై పంపిణీ చేయడం నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించి రైతులకు సన్నధాన్యానికి బోనస్ ఇప్పించడం, పంట రుణమాఫీలో చేదోడు వాదోడుగా ఉండడం, మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు, కందులు కొనుగోలు చేయడం, రైతులకు కనీస మద్దతు ధర ఇప్పించడం, ఆత్మ నిర్భయ భారత్ పథకం ద్వారా నాబార్డ్ రుణాలతో మండల కేంద్రాల్లో గోదాం నిర్వహించి రైతులకు అద్దెకిచ్చి పంటలు నిల్వ చేసుకునే అవకాశం కల్పించడం, పీఏసీఎస్‌లో క్యాష్ కౌంటర్ నిర్వహించి డ్వాక్రా మహిళలకు రుణాలు ఇప్పించడం, రైతులకు వ్యక్తిగత రుణాలు, బంగారం ఆభరణాలపై పంట రుణాలు ఇప్పించడం, వ్యవసాయ ట్రాక్టర్లు పరికరాలు రాయితీపై ఇప్పించడం ఇలాంటి పనులు చేస్తూ రైతాంగానికి వెన్నుదన్నుగా ఉంటున్నారు. ఒక్కొక్క సొసైటీ పరిధిలో కొన్ని గ్రామాలను ఏర్పాటు చేసి ఆగ్రామీణ ప్రాంతా రైతాంగానికి వెన్నుదన్నుగా ఉంటున్నారు.

● నేటితో పదవీకాలం పూర్తి..

పీఏసీఎస్, డీసీసీబీలకు 2020 ఫిబ్రవరి 15న ఎన్నికలు నిర్వహించారు. ఐదు సంవత్సరాలు ముగిసినందున 14 ఫిబ్రవరి 2025 లో వారి పదవీకాలం ముగియనుంది ప్రాథమిక వ్యవసాయక పరపతి సంఘంలో మూడు అంచల విధానం ఉంది ప్రజలు నేరుగా పీఏసీఎస్ పరిధిలోని డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ఈడైరెక్టర్లు పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారు. ఎన్నికైన పీఏసీఎస్ చైర్మన్లు డీసీసీబీ డైరెక్టర్ లను ఎన్నుకుంటారు. ఈడీసీసీబీ డైరెక్టర్లు అంతా కలిసి డీసీసీబీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారు. డీసీసీబీ చైర్మన్లు అంతా కలిసి రాష్ట్రస్థాయిలో టెస్కాబ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారు. వీరి ఆధ్వర్యంలో పీఏసీఎస్‌లు పనిచేస్తాయి. తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది డీసీసీబీలు, 906 పీఏసీఎస్‌లు ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 70 పీఏసీఎస్‌లు, ఒక డీసీసీబీ పరిధిలో 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో డీసీసీబీ పరిధిలో 32 బ్యాంకు బ్రాంచ్‌లు ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా పరిధి లో 18 పీఏసీఎస్‌లు ఉన్నాయి.

● కాంగ్రెస్ పార్టీలో మెజార్టీ చైర్మన్లు

కాంగ్రెస్ పార్టీలో మెజార్టీ డీసీసీబీ, పీఏసీఎస్ చైర్మన్‌లు ఉన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో డీసీసీబీ ఎన్నికలు జరుగగా కొన్ని కాంగ్రెస్‌కు, కొన్ని బీఆర్ఎస్‌కు దక్కాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంతమంది డీసీసీబీ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా మరికొన్ని చోట్ల అవిశ్వాస తీర్మానం పెట్టి టిఆర్ఎస్ చైర్మన్‌లను తొలగించి కాంగ్రెస్ వారికి చైర్మన్ పదవీ కట్టబెట్టారు. రాష్ట్రంలో 9 డీసీసీబీలు ఉండగా కరీంనగర్ డీసీసీబీ మినహా మిగిలిన ఎనిమిది డీసీసీబీ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నారు. అలాగే రాష్ట్రంలో 906 పీఏసీఎస్ సంఘాలు ఉండగా సుమారు 700 పీఏసీఎస్ సంఘాల పాలకమండలి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ మారినేని రవీందర్రావు, తెలంగాణ టెస్కాబ్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. దీంతో మెజార్టీ పీఏసీఎస్, డీసీసీబీ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, వీరికి మరో ఆరు నెలల పాటు పదవీకాలం పొడిగించే అవకాశం కనిపిస్తుంది.

● మంత్రిని ఆశ్రయించిన చైర్మన్లు

వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు పరిధిలో పీఏసీఎస్, డీసీసీబీ సంఘాలు పనిచేస్తున్నాయి. ఈమేరకు మెజార్టీ డీసీసీబీ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆశ్రయించి తమకు మరో ఆరు నెలల పాటు పదవులు పొడగింపు ఇవ్వాలని ఆశ్రయించినట్లు సమాచారం. ఈ మేరకు అన్ని సంఘాలు తీర్మానం చేసి ఇవ్వాలని కోరగా ప్రధానంగా డీసీసీబీలు తీర్మానం చేసి ఇచ్చినట్లు తెలుస్తుంది. భవిష్యత్తులో ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేయమని, రైతులందరికీ బోనస్ ఇవ్వాలని, రుణమాఫీ చేయాలని, ఇతరత్రా డిమాండ్లతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే తీర్మానాలు చేయమని, ప్రభుత్వ నిబంధనకు అనుకూలంగా పనిచేస్తామని తీర్మానం చేసి ఇచ్చారు. ఈ మేరకు మంత్రి తుమ్మల కార్యాలయంలో డీసీసీబీ, పీఏసీఎస్‌లకు మరో ఆరు నెలల పాటు పదవీ పొడగించాలని కోరుతూ సీఎం వద్దకు ఫైల్ పంపించినట్లుగా సమాచారం. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో రైతాంగం పరిస్థితి దయనీయంగా ఉంది. మిర్చి, పత్తి పంటలు పోయాయి. రెండు లక్షల రుణమాఫీ కాలేదని రైతులు ఆగ్రహంగా ఉన్నారు. రైతు భరోసా సక్రమంగా అందడం లేదు. గత ఎన్నికల ముందు ఎకరానికి రూ.15000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం రూ.12000 ఇస్తామని ప్రకటించింది దాంతో గత వర్షాకాలానికి సంబంధించిన రైతు భరోసా కూడా చెల్లించలేదు. రైతుల ధరణి సమస్యలు పరిష్కారం కాలేదు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల మూలంగా నష్టపోయిన రైతాంగానికి పరిహారం కూడా సరిగా దక్కలేదు. దీంతో పీఏసీఎస్, డీసీసీబీలకు పదవీకాలం పొడిగింపు వస్తుందా రాదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.



శ్రీలింగమంతుల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

- స్వామివార్లకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శ్రీలింగమంతుల మహోత్సవం కార్యక్రమంలో ప్రత్యేక పూజల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో జాతరను నిర్వహించడం ఆనందకరమని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.యాదవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. యాదవులు, పార్టీ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకొని పూజలుచేశారు. ప్రజలను, పశు , పక్ష్యాదులను కాపాడుతూ, పాడి పంటలను సమృద్ధిగా ఇవ్వాలని స్వామివారిని కోరుకున్నారు. యాదవుల కోరిక మేరకు లింగన్న జాతరలో మురళీనాయక్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, చిలువేరు సమ్మయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల వీరన్న యాదవ్, మండల యూత్ నాయకులు, గ్రామ నాయకులు, డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని చేపట్టాలి

- లెఫ్ట్ పార్టీల డిమాండ్

నవతెలంగాణ-తొర్రూరు



డివిజన్ కేంద్రమైన తొర్రూరులో పేద, బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం కోసం మంజూరైన వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు సమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్‌లు డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరులోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో జరిగిన మూడు పార్టీల నాయకుల సమావేశం జరిగింది. ఈసమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ప్రజలకు అవసరమైన డిమాండ్లను సాధించడం కోసం ఉద్యమం సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయిన ఈప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైన ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణాన్ని చేపట్టకపోవడం బాధ్యతా రహిత్యమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ 100 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు, రైతులకు అంతర్గత రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని వాటిని గుర్తించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళనకు సిద్ధమైనట్టు వారు తెలిపారు. ఈసమస్యల పరిష్కారానికి ప్రజలు మా పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు హోమ భిక్షపతి, సీపీఐఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, బానోతు లక్ష్మణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మూర్ఛ వ్యాధిపై అవగాహన అవసరం

- లయన్స్ క్లబ్ టీచర్స్ ప్రధాన కార్యదర్శి సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:



మూర్ఛ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ప్రధాన కార్యదర్శి వెలిదె సురేష్ కుమార్ అన్నారు. గురువారం వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశపారంపర్యంగా, అధిక మద్యపానం, ధూమపానం వల్ల, తలకు బలమైన గాయాలు కావడం, అధిక మానసిక ఒత్తిడి వల్ల, నిద్రలేమి కారణంగా, సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల, మెదడులోని నరాలు దెబ్బతిని మూర్ఛ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మూర్ఛ వ్యాధిని నివారించవచ్చన్నారు. మూర్ఛ వ్యాధి బారిన పడిన వారిని సామాజిక బహిష్కరణ చేయకుండా, వారికి తగిన వైద్యాన్ని అందించాలని, మూఢనమ్మకాలు విడనాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, శ్రీధర్, దయాకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టి వేత

నవతెలంగాణ-గార్ల:

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా గురువారం తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సత్యనారాయణపురం క్రాస్ రోడ్డు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బయ్యారం మండలం సంతులాల్ పోడు తండాకు చెందిన తేజావత్ శ్రీను అనే వ్యక్తి సత్యనారాయణ పురం సమీపంలో ఉన్న ఆకేరు వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తీసుకెళ్తుండగా పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈసందర్భంగా ఎస్సై రియాజ్ పాషా మాట్లాడుతూ మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వంట గ్యాస్ లీక్..


తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-పెద్దవంగర:

వంట గ్యాస్ లీక్ కావడంతో పెను ప్రమాదం తప్పిన ఘటన మండలంలోని పోచంపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఆలకుంట్ల వెంకటమ్మ రోజూ మాదిరిగానే గురువారం ఉదయం ఇంటిలో స్టవ్ అంటించగానే వెంటనే గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న వంట సామాగ్రి పాక్షికంగా ధ్వంసమైనట్లు వెంకటమ్మ తెలిపారు. ఒక్కసారిగా ఇంట్లో నుండి స్వల్పంగా మంటలు రేగడంతో చుట్టుపక్కల వారు చూసి గ్యాస్ మెద్దును బయట పడేశారు. అయితే అక్కడ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

కోళ్ల ఫారాలు విలవిల.. చికెన్ దుకాణాలు వెలవెల..!





● వెంటాడుతున్న బర్డ్ ఫ్లూ భయం..

నవతెలంగాణ-మహబూబాబాద్

మాంసం ప్రియులు సతమతమవుతున్నారు. బర్డ్ ఫ్లూ కొక్కెర రోగం భయంతో మాంసం తినడం తగ్గించేశారు. కోళ్ల ఫారాల రైతులు విలవిల లాడు తుండగా చికెన్ దుకాణాలు వెల వెలబో తున్నాయి. చికెన్ తినాలా వద్దా అనే సంది గ్ధంగా ప్రజలు కొట్టు మిట్టాడుతున్నారు. వసతి గృహాలకు మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ సెంటర్లకు యధా విధిగా కోడిగుడ్లు మాంసం సరఫరా చేస్తున్నారు. 100 డిగ్రీల వద్ద ఉడికించి తింటే భయం లేదని పశు సంవర్ధక శాఖాధికారులు అం టున్నారు. ఆంధ్ర మహారాష్ట్రలలో బర్డ్ ఫ్లూ కొక్కెర వ్యాధి సోకడంతో తెలంగాణ ప్రభుత్వం అప్ర మత్తమైంది. ఆరాష్ట్రాల నుంచి తెలంగాణకు కోళ్లు, కోడిగుడ్లు రాకుండా 24 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లుగా చెబుతున్నారు. కాని తెలంగాణ ప్రజలు చికెన్ కోడిగుడ్లు తినాలా వద్దా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఒక క్లారిటీ ఇవ్వకపోవడంతో అటు పశు సంవర్ధక శాఖ అధికారులు ఇటు రైతులు, అటు మాంసం ప్రియులు అయోమయంలో పడ్డారు. గత రెండు వారాలతో పోలిస్తే గత వారం రోజులుగా చికెన్ కోడిగుడ్ల ధరలు తగ్గుతూ వస్తున్నాయి. కొనేనాధుడు లేక చికెన్ షాపులు వెలవెల పోతు న్నాయి. పౌల్ట్రీ పరిశ్రమ కోళ్ల ఫారాల రైతులు కోళు ఎదగక ముందే అమ్మి సొమ్ము చేసుకోవడానికి ముందుకు వస్తున్నారు . తెలంగాణలో వైరస్ లక్షణాల ఆనవాళ్లు ఎక్కడా లేవని పశువుల శాఖ అధికారులు అంటున్నారు.

● వినియోగం తగ్గినా తగ్గని ధరలు

జిల్లాలో బర్డ్ ఫ్లూ కొక్కెర వ్యాధి భయంతో క్రమంగా మాంసం కోడిగుడ్ల వినియోగం తగ్గు తున్నాయి. 50 శాతం మాంసం కోడిగుడ్ల విని యోగం తగ్గినప్పటికీ మాంసం వ్యాపారులు ధరలు తగ్గించడం లేదు. మానుకోటలో కోడిగుడ్లు మాంసం వ్యాపారులు సిండికేట్‌గా కొనసా గుతున్నారు. దాని మూలంగానే ధరలు తగ్గడం లేదని ప్రజలు అంటున్నారు చికెన్ కిలో గతంలో 240 ఉండగా 180కి దిగి వచ్చింది. గతంలో కోడిగుడ్డు ఒకటి ఏడు రూపాయలు ఉండగా అయిదు రూపాయలకు దిగి వచ్చింది. ప్రజల్లో మాత్రం వినియోగం 50 శాతం తగ్గిందని చెప్పక తప్పదు. వ్యాపారులు మాత్రం ధరలు తగ్గించడానికి సిద్ధంగా లేరు. జిల్లాలో 85 ఫారాలు, 7 లక్షల27 వేల కోళ్లు మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాల్లో ఉండగా 11 మండలాల్లో మాత్రమే 85 కోళ్ల ఫారాలు ఉండగా ఆ కోళ్ల ఫారాలలో 7,27,490 కోళ్లు పెంచు తున్నట్లు అధికారులు తెలిపారు. బయ్యారంలో ఒక కోళ్ల ఫారంలో 2000 కోళ్లు, చిన్న గూడూరులో ఒక కోళ్ల ఫామ్‌లో 1500 కోళ్లు , దంతాలపల్లిలో నాలుగు కోళ్ల ఫారాలు, 16 వేల కోళ్లు, డోర్నకల్ లో 10 కోళ్ల ఫారాల లో ఒక లక్ష 34 వేల కోళ్లు, కేసముద్రంలో నాలుగు కోళ్ల ఫారాలలో 28 వేల కోళ్లు, కురవిలో 12 కోళ్ల ఫారాలలో 2,08,500 కోళ్లు, మహబూబాబాద్ లో ఏడు కోళ్ల ఫారాలలో 87,500 కోళ్లు, మరిపెడలో 11 కోళ్ల ఫారాలలో 31 990 కోళ్లు, నరసింహ పేటలో ఏడు కోళ్ల ఫారాలలో 49,500 కోళ్లు, నెల్లికుదురులో 18 కోళ్ల ఫారాలలో 1,14,000 కోళ్లు, తొర్రూర్‌లో 10 కోళ్ల ఫారాలు, 54,500 కోళ్ల ఫారాలు పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు.

- బర్డ్ ఫ్లూకు టీకా లేదు
- అధికారి యంత్రాంగం అప్రమత్తంగా ఉంది

పశుసంవర్ధక శాఖ
డిప్యూటీ డైరెక్టర్ బి.కిరణ్ కుమార్

బర్డ్ ఫ్లూ వ్యాధికి టీకా లేదని తెలంగాణతోపాటు మానుకోట జిల్లాలో బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.కిరణ్ కుమార్ తెలిపారు జిల్లాలో ప్రాథమిక పశు వైద్య కేంద్రాలు 23 ఉండగా 23 మంది వైద్యులు ఉన్నారని తెలిపారు. జిల్లాలో 19 ప్రాథమిక పశు వైద్య ఉపకేంద్రాలు 19 ఉండగా 8 కేంద్రాలలో పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని పౌల్ట్రీ రైతులకు పశుసంవర్ధక శాఖ అధికార సిబ్బంది యంత్రాంగానికి రెండు దఫాలుగా బర్డ్ ఫ్లూ వారిపై అవగాహన తరగతులు నిర్వహించామన్నారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ కొక్కెర వ్యాధి లక్షణాలు వైరస్ లేదని స్పష్టం చేశారు.





వట్టి వాగు జాతరలో పోటెత్తిన భక్తులు

- ఆదివాసి సాంప్రదాయాల మధ్య ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని వట్టి వాగు సమ్మక్క-సారలమ్మ జాతర ఆదివాసీ సంస్కృతి సాంప్ర దాయాల మధ్య ఘనంగా జరుగుతుంది. బుధవారం నుండి ప్రారంభమైన శ్రీస మ్మక్క-సారలమ్మ జాతరలో శుక్రవారం భక్తులు పోటెత్తారు. క్యూలైన్‌లో నిలబడి భక్తులు వనదేవతలను దర్శించుకున్నారు. శివశక్తుల పూనకాలతో దేవతలను భక్తులు దర్శించుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో వచ్చారు. గూడూరు, కొత్తగూడ, గంగారం, మహబూబాబాద్ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై వనదేవతలను దర్శించుకున్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు వనదేవతల గద్దెలపై ఉన్న పూజారులు అమ్మవారి కుంకుమను పెడుతూ ఆశీర్వదించారు పిల్లాపాపలతో జాతరకు వచ్చిన భక్తులు తమ మొక్కులను చెల్లిస్తూ యాటపోతులు, కోళ్ల తో మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా జాతర నిర్వాహక కమిటీ బాధ్యతలు ఏర్పాట్లను చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షులు పెనక నాగయ్య, పూజార్ల కమిటీ అధ్యక్షులు దారం సిద్దు, ఈసం సహదేవ్, వాసం భద్రయ్య, సనప వీరస్వామి, కారం లక్ష్మయ్య తాటి సుధాకర్‌లు పాల్గొన్నారు

వనదేవతలకు ముక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని పొట్టి వాగు సమ్మక్క-సారలమ్మ వనదేవతలను మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ దర్శించుకున్నారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమములో స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు వాంకుడోతు కటార్ సింగ్, ఆరే వీరన్న, బోడ కిషన్, చీదురు వెంకన్న, బోడ ఎల్లయ్య, బెజ్జం రమేష్, మన్మోహన్‌రెడ్డి, ఆకుల రమేష్, జలగం సంపత్‌రావు, పిన్నింటి సుధాకర్‌రావు, రహీం భాష, బానోతు సురేష్ వివిధ గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు మోసం..!

- పెట్రోల్‌తో పాటు నీళ్లు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



తొర్రూర్ డివిజన్ చింతలపల్లి శివారు తొర్రూర్-నర్సంపేట ప్రధాన రహదారిపై భద్రకాళి దేవాలయం ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకులో పెట్రోల్ కు బదులు నీళ్లు వస్తున్నాయి. వినియోగదారులు ఆశ్చర్య పోయేలా తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన హరిబాబు అనే వినియోగదారుడు బుధవారం రాత్రి తన వాహనంలో వంద రూపాయల పెట్రోల్ పోయించుకుని ఇంటికి వెళ్ళాడు. మరునాడు ఉదయం తన బైక్‌ను స్టార్ట్ చేయడంతో స్టార్ట్ కాక ఇబ్బందులు పెడుతుండడంతో వాహనంలోని పెట్రోలు బయటికి తీసి చూడగా పెట్రోల్ బదులు నీళ్లు వచ్చాయి. దీంతో వాహనంలోని పెట్రోల్ అంతా తీసి బయటికి వెళ్లి చూడగా పెట్రోల్‌లో నీళు కలిశాయని వాహనదారుడు గురువారం పెట్రోల్ బంకు లో వచ్చి ఇదేమిటని ప్రశ్నించి బంకు సిబ్బందిని అడగడంతో మేము చేసేది ఏమీ లేదని, చెప్పడంతో వినియోగదారుడు ఆందోళనకు దిగాడు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పెట్రోల్ బంకుల్లో మోసం జరుగుతుందని హరిబాబు తెలిపాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెట్రోల్ బంక్‌లను నిత్యం పర్యవేక్షించాలని కోరాడు..

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతానని ఆరు నెలల ముందే తెలుసు

- కార్యకర్తలకు అండగా ఉంటాం
- విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతానని ఆరు నెలల ముందే తెలుసు అని ఈ విషయాన్ని పసిగట్టి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలియజేశానని, తాను ఓడిపోయే పరిస్థితిలో ఉన్నానని, ఎన్నికల్లో పోటీకి విరమించుకొని వేరే స్థానంలో పోటీ చేస్తానని కేసీఆర్‌కు చెప్పినా వినలేదని తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో టీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కార్యకర్తలతో తన మనోగతాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనతో ఉన్న ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని, కష్టకాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తల పేర్లు నమోదు చేసుకుంటున్నానని, కార్యకర్తల కోసమే వారి మనోధైర్యం కాపాడుకోవడం కోసం గ్రామాలలో పర్యటిస్తున్నానన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఇంట్లో కూర్చున్న గెలుస్తానన్నారు. గత ఎన్నికల్లో దయాకర్‌రావు ను ఎందుకు ఓడ కొట్టామని ప్రజలు బాధపడుతున్నారని, అయినా కార్యకర్తల ధైర్యం కోసం రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ లను గెలిపించుకొని ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు హితబోధ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం కాలం నుండి గ్రామాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, గ్రామాల్లో అభివృద్ధి ఎలా జరుగుతుందన్నారు. గతంలో చేసిన సర్పంచ్‌లకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, వారికి బిల్లులు చెల్లించే విధంగా కృషి చేస్తానన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఒక విజన్ తో పనిచేసిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ అంతా తగ్గిపోయిందని, ఎమ్మెల్యేలు మంత్రులు అంతా అవినీతి మయం చేస్తున్నాంన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఆరు జడ్పీటీసీ స్థానాలు, 6 ఎంపీపీ స్థానాలు టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని, ఇకనుండి కార్యకర్తలపై కేసులు పెడితే తానే రంగంలోకి దిగుతానన్నారు. తొర్రూర్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి ఎటు పోయిందని ప్రశ్నించారు. తొర్రూర్ మండలంలో తాను మంజూరు చేసిన రోడ్ల నిర్మాణం ఎటు పోయిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని అందించి 24 గంటల విద్యుత్ సరఫరా ద్వారా రైతులకు సాగునీరు అందించామని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సీనియర్ నాయకులు పోనుగోటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, చామకూరి ఐలయ్య ప్రదీప్‌రెడ్డి, ఎన్నమనేని శ్రీనివాసరావు, బిందు శ్రీనివాస్, గాంధీ నాయక్, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, నల్ల మాస ప్రమోదు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం:



మండల పరిధిలోని గంధంపల్లి సమ్మక్క సారక్క వన దేవతలను గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, మాజీ వార్డ్ నెంబర్ చల్లా సురేష్, సవవట్ రాందాస్, చెరుకుపల్లి రవి, భూక్య శ్రీను, సత్యం, గుగులోతు మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం ఫిబ్రవరి 14, 2025

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేత

నవతెలంగాణ-గణపురం



మండలంలోని ధర్మారావు పేట గ్రామంలో కెటికె ఓసీత్రీ ప్రభావిత ప్రాంతంలో సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు గురువారం సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథిగా సేవా కోఆర్డినేటర్ ఆఫీసర్ పి శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ... ఇలాంటి వృత్తి శిక్షణ కార్యక్రమాలు స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతాయన్నారు. టైలరింగ్ కోర్స్‌లో సాధించిన నైపుణ్యాన్ని వృధా చేయకుండా, నిరంతరం అభ్యాసం చేసి ఆర్థికంగా స్వయం సమ ద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, వెల్ఫేర్ ఆఫీసర్, కేటీకే ఓసీత్రి సేవా కోఆర్డినేటర్ కె ప్రవీణ్, టైలరింగ్ టీచర్ ఎల్ సుజాత, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాపై నిరంతర పర్యవేక్షణ

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ-మంగపేట

ఇసుక రవాణాపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఇసుక రీచ్ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్ అన్నారు. గురువారం మండలానికి వచ్చిన ఆయన ఏటూరు నాగారం సీఐ ఏ శ్రీనివాస్, స్థానిక ఎస్సై టీవీఆర్ సూరితో కలిసి మండలంలోని రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలను తనిఖీ చేశారు. క్వారీలోని ఇసుక నిల్వలపై ఆరా తీసి వారి ఆఫీసులో ఉన్న రికార్డులను పరిశీలించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జీరో బిల్లులు డబుల్ ట్రిప్, అదనపులోడు, నకిలీ బిల్లులు, తదితర తప్పుడు సమాచారంతో ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిధి అన్ని క్వారీలలో ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులున, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. కనుక క్వారీల నిర్వహణలో అవకతవకలకు పాల్పడవద్దని తెలిపారు.





ఇసుక అక్రమ రవాణాపై ఆర్డిఓకు, తహసీల్దార్‌కు వినతి

టేకుమట్ల : టేకుమట్ల చిట్యాల మండలాలలో అక్రమంగా ఇసుక రావణ చేస్తున్న వారిపై, శాంతినగర్ గుట్టలో అక్రమ మొరం తవ్వకాల గురించి భూపాలపల్లి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి మొరం ఇసుక అక్రమార్కులపై కఠిన చర్యలకు తీసుకుంటామన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గర్మిళ్లపల్లి, టేకుమట్ల, సోమనపల్లి, అంకుషాపూర్, కలికోటపల్లె గ్రామాల నుండి అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను పక్క జిల్లాలకు తరలిస్తున్నారని చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ నియోజకవర్గ ఇన్‌చార్జి వేల్పుగొండ మహేందర్, టేకుమట్ల మండల అధ్యక్షులు సంఘీ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం, వాజేడు మండలాల్లో చట్ట వ్యతిరేకంగా గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని, చర్యలు తీసుకోవాలని హైకోర్టు , సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ అక్రమాల పై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకి, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ , నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు. జేసీబి మెషినరీలతో నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దొంగ పాస్ బుక్ లను సృష్టించి రైతుల పేరిట ఇసుక తవ్వకాలు జరిపి కోట్ల రూపాయలు అధికారులు, ఇసుక కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇసుక లారీలతో ఇబ్బందులు... పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కాళేశ్వరం

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఇసుక లారీలతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుగుల, మద్దులపల్లి, కుంట్లట్లం, తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం గ్రామం అనుకోని ఉన్న ఇసుక క్వారీకి ఎక్కువగా లారీలు రావడంతో వాటిని రోడ్డు మీదనే నిలుపుతున్నారని మండిపడుతున్నారు. దాదాపు 2 కిలో మీటర్ల వరకు లారీలు రోడ్డు మీదనే ఉండటంతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెబుతున్నారు. అధికారులు స్పందించి లారీలను రోడ్డుపై నుంచి తొలగించాలని కోరుతున్నారు.



ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నాటకాలు, రోల్ ప్లే, రైమ్స్ తదితర అంశాల పై పూర్తిగా ఆంగ్లంలోనే నిర్వహించి ఉపాధ్యాయులను మెప్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, సురేష్, ఈశ్వరమ్మ, గురు తేజ, నజ్మా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్లలో పేరిణి నృత్యం చిత్రీకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో పేరిణి నృత్యాలు చిత్రీకరించారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో గురువు పేరిణి సందీప్ ఆధ్వర్యంలో 20మంది కళాకారులు, డైరెక్టర్ శ్రవణ్, విక్టరీ ఏపూరి పర్యవేక్షణలో 50 నిమిషాల నిడివితో పేరిణి నృత్యాలను గురువారం చిత్రీకరించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కోట గుళ్లను ఎంపిక చేసి నూతన అంశాలను ప్రాతిపధికగా పేరిణి ప్రాముఖ్యతను భావితరాలకు అందించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేరిణి నృత్యం గురువు సందీప్ తెలి పారు. ప్రపంచవ్యాప్తంగా కాకతీయుల శిల్ప సంపదను పరిచయం చేసేం దుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన తెలంగాణ భాష సాంస్కృతికశాఖ సం చాలకులు మామిడి హరికృష్ణకు పేరిణి నృత్య బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు

కలష్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని కలష్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి అన్నారు. మహదేవ్‌పూర్ మండలస్త బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొరిపెల్లి తిరుపతి రావు అనే రైతు కలష్ సీడ్స్ కంపెనీ బీఎస్ఎస్-919 టమాటో వరంగల్ చాపట మిర్చి రకం విత్తనాలు సాగు చేశాడు. మిరప తోటలో గురువారం రైతు పంట ప్రదర్శన క్షేత్రంను 250 మంది రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలష్ సీడ్స్ సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు పొందుతారని తెలిపారు. ఇతర రకాల విత్తనాల సాగు చేసిన రైతుల కంటే కలష్ సీడ్స్ సాగు చేసిన రైతులు అత్యధిక దిగుబడి పొందొచ్చని తెలిపారు. అనంతరం ఈ మిర్చి రకం సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతు కోరెపెల్లి తిరుపతిరావును సన్మానించి బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో విత్తన డిస్ట్రిబ్యూటర్ రాజు మొగిలి, శంకర్, విత్తన డీలర్లు, ఎస్ఓ రాజు పాల్గొన్నారు.

ఉపాధి ప్రణాళిక ఖరారు !

1,53,800లక్షల పనిదినాలు..
రూ.4.69 కోట్ల నిధులు.
2025-26 సంవత్సరానికి కార్యాచరణ
జల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత
'ఆత్మీయ భరోసా'తో ఉపాధి హామీ పనులకు పెరగనున్న డిమాండ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నియంత్రించి కూలీలకు వంద రోజుల పని కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మండలంలో చేపట్టాల్సిన పనుల కార్యాచరణ ప్రణాళికను మండల ఉపాధిహామీ అధికారులు సిద్ధం చేశారు. మండలంలో 15 గ్రామాల పరిధిలో రూ.4.69 కోట్లతో కూడిన 5లక్షల పనిదినాలను కల్పించేలా ప్రణాళిక తయారు చేసింది.

మండలంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఉపాధిహామీ కింద 1,53,800 పని దినాలు కల్పించాలని నిర?యించారు.కూలీలు చేసిన ఉపాధిహామీ పనులతోపాటు మెటీరియల్ కాంపోనెంట్ కింద చెల్లించేందుకు గాను మొత్తం 4.69 కోట్ల నిధులు వ్యయం కానున్నట్లుగా ప్రతిపాదనలు పంపారు. కూలీలకు రోజుకు రూ.300 కూలి గిట్టుబాటు అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గతేడాది అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 31 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో ఎంపిక చేసిన పనులను గుర్తించారు. కాగా ఉపాధి హామీ ద్వారా చేపట్టాల్సిన పనుల్లో జలసం రక్షణకు తొలి ప్రాధాన్యతనివ్వనున్నారు. వ ర్షపు నీటిని సంరక్షించి,భూగర జేలాలను పెంపొం దించేలా ఇంకుడుగుంతలు, వాటరేడ్లు, చెక్ డ్యాము లు, చెరువుల్లో పూడిక తీత, పంట కాలువలు, నీటికుంటల నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే పశువుల పెంపకందారులకు సైతం లబ్ధిచేకూర్చేలా ఉపాధిహామీ నిధులతో పశువుల షెడ్లు, నీటితొ ట్టేలను నిర్మించుకునే అవకాశం కల్పించారు. నర్సరీల ఏర్పాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, నీటి పారుదలకు సంబంధించి కాలువల పూడికతీత, పంట పొలాలకు అనుసంధాన రోడ్లు, హరితహారం కింద మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు తీయడం, మొక్కల సంరక్షణకు నీటిని సరఫరా చేయడం వంటి పనులతో పాటు ఆయా గ్రామా ల్లోని పరిస్థితులకు అనుగుణంగా ఇతరత్రా ఉపాధి పనులను చేపట్టనున్నారు.

మండలంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గానూ 8,492 కుటుంబాల్లోని 18,903 మంది కూలీలకు 1,53,800పనిదినాలను కల్పించారు. ఇందుకోసం రూ.4.69 కోట్లు వెచ్చించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో 50 రోజుల సమయం మిగిలి ఉండడంతో 5వేల వరకు పనిదినాలను కల్పించే అవకాశమున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. త్వరలో ప్రారంభమయ్యే ఉపాధి పనులకు ఈసారి భారీగా డిమాండ్ ఏర్పడే అవకాశముంది. ఎందుకంటే ఉపాధి కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12వేల ఆర్థికసాయం అందిస్తోంది. దీంతో జాబ్కార్డు కలిగి ఉండి ఇన్నిరోజులు పనులకు వెళ్లనివారు, జాబ్ కార్డు తీసుకోకుండా ఉన్న నిరుపేదలంతా ఉపాధిహామీ పనులకు హాజరయ్యేందుకు మొగ్గుచూపుతున్నారు. ఇందుకు అనుగుణంగా పనులు కల్పించేదిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

మండలంలో ఉపాది పరిస్థితి ఇలా...

2025-26 ఆర్థిక సంవత్సరంలో 1,53,800 పని దినాలు కాగా, రూ.4.69కోట్లు కేటాయించారు. మండలంలో జాబ్ కార్డులు 8,492, యాక్టివ్ జాబ్ కార్డులు 5,838 ఉన్నాయి. మొత్తం కుటుంబాలు 8,492 ఉండగా మొత్తం కూలీల సంఖ్య 18,903. నమోదు చేసిన కూలీల సంఖ్య 11,225, పనులకు హాజరయ్యే కూలీలు సంఖ్య 1114 ఉంది.

పేదలకు ప్రజలకు అండగా ఉంటాం

శ్రీరామక ష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్
అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట

అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కనీస అవసరాలు తీర్చుకోలేని పేద ప్రజలకు శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పర్యటించిన శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయి వీధిన పడ్డ గాంధార్ల సమ్మక్కను పరామర్శించారు. సమ్మక్కకు 25 కిలోల బియ్యాన్ని రూ.3వేల నగదు అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వలబోజు అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మతిచెందగా అతని కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యాన్ని రూ.1500 అందించారు. అక్కడి నుండి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అనంతుల వనమాల ఇంటికి వెళ్లి ఆమె కుమారుడు రవిని పరామర్శించారు. తమ ట్రస్ట్ తరపున పేదల కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో శ్రీరామక ష? సేవా ట్రస్ట్ సభ్యులు బాడిషా నవీన్, మహేష్, మండల సంతోష్, తిమ్మంపేట గ్రామస్థులు యాగ్గడి అర్జున్, పూసల నరసింహారావు, జాడి





రాంబాబు, జీముడ నాగేష్, దుర్గం నరసింహారావు, దీకొండ బాబు, పూజారి సతీష్, దుర్గం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్.. ఇక్కట్లు !

ఆధార్, ఎస్సెస్సీ మెమోలో పేరు ఒకేలా ఉండాల్సిందే
లేకుంటే దరఖాస్తుకు నిరాకరణ
మార్పు కోసం ఆధార్ సెంటర్ల బాట

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40శాతం వాటాతో ఎస్సీ విద్యార్థులకు స్కాలర్షిప్ అందివ్వనున్నాయి. బోధన ఫీజులు, ఉపకార వేతనాలను వారి అకౌంట్లలో జమ చేయనున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దరఖాస్తు విధానాన్ని రూపొందించింది. ఈ క్రమంలో ఈ ఏడాది నుంచి అప్లికేషన్ ప్రక్రియ కూడా మారింది. ఇందులో భాగంగా విద్యార్థి మొదటి దశలో తన పదో తరగతి మెమోలో ఉన్న పేరు, ఆధార్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుంది. రెండింటిలో పేరు ఒకేలా ఉంటేనే ప్రక్రియ ముందుగు సాగుతుంది. లేకపోతే సమీపంలో ఉన్న ఆధార్ సెంటర్లో పేరులో మార్పు చేసుకోవాలని సూచిస్తోంది. ఇలాంటి వారంతా ఆధార్ కేంద్రాలకు పరుగు పెడుతున్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ ఇతర కోర్సులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ఈ నిబంధనతో ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు గతేడాది డిసెంబర్ 31తో స్కాలర్షిప్ దరఖాస్తు ప్రక్రియ ముగియగా, ప్రభుత్వం మార్చి 31వరకు పొడిగించింది. మండలంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ దరఖాస్తులు చాలా తక్కువగా వచ్చాయి. సగం మంది కూడా అప్లై చేసుకోలేదని సమాచారం. దరఖాస్తు ప్రక్రియ విధానంలో మార్పుతో పాటు ఎస్సెస్సీ మెమో, ఆధార్ కార్డులో పేరు ఒకేలా ఉండాలనే నిబంధన ఇందుకు కారణంగా తెలుస్తోంది. పేర్లలో తేడాలు ఉన్న వారు ఆధార్ సెంటర్ల బాట పడుతున్నారు. అప్డేట్ కోసం రోజుల తరబడి నిరీక్షిస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ కేంద్రాలు దూర ప్రాంతాల్లో ఉండటంతో చాలా మంది అప్లై చేసుకోలేక పోతున్నారు. మండలంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను స్కాలర్షిప్ కోసం ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు మొత్తం 80 మంది మాత్రమే ఫ్రెష్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇందులో ఎస్సి, ఎస్టీ విద్యార్థులు 30 మంది ఉండగా, బీసీలు 30 మంది, ఈడబ్ల్యూఎస్ 10 మంది, మైనారిటీ లు 10 మంది ఉన్నారు. ఇక ఎస్సి విద్యార్థులు కేవలం 8 మంది మాత్రమే ఉండడం గమనార్హం.

నిబంధన తొలగించాలి

స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పదోతరగతి మెమో, ఆధార్ కార్డులో పేరు ఒకేలా ఉండాలన్న నిబంధనతో చాలా మంది ఉపకార వేతనానికి దూరమయ్యే అవకాశం ఉంది. ప్రభు త్వం చొరవ చూపి ఈ నిబంధనను తొలగించాలి.

- రాహుల్, విద్యార్థి సంఘం నాయకుడు



ఇంగ్లీష్ బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ- ములుగు

జిల్లాలో దిశా ఫౌండేషన్ వారు ఈసీఐఎల్ వారి ఆర్థిక సహకారంతో మండలానికి ఆరు ప్రాథమిక పాఠశాలల చొప్పున జిల్లాలో 54 పాఠశాలలను ఎంపిక చేశారు. అందులోని ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ బోధనపై ప్రత్యేక శిక్షణ అందించారు. ప్రాథమిక పాఠశాలలో దిశ ఫౌండేషన్ వారు చేపట్టిన ఇంగ్లీష్ బోధనలో మెలకువలు విద్యా సంబంధ ప్రోత్సాహ కార్యక్రమాలను పర్యవేక్షించుటకు ఈసీఐఎల్ బృందం జనరల్ మేనేజర్ సీ మురళీధర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి వేణుబాబు, పర్సనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ గురువారం ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందరరేగా బ ందం సభ్యులు దిశా ఫౌండేషన్ వారు ములుగు జిల్లాలో దత్తత తీసుకున్నటువంటి పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించి సంత ప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ములుగు మండలంలోని బండారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను, వారు ప్రదర్శించిన నాటకాలను వీక్షించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఇసిఐయల్ టీం, దిశ ఫౌండేషన్ వారు జిల్లా కలెక్టర్ కనికలిసి పాఠశాలల్లో ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బావి చుట్టూ ప్రహరీ నిర్మించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మంగపేట



ప్రహరీ లేకుండా ప్రమాదకరంగా ఉన్న బావి చుట్టూ కంచెను ఏర్పాటు చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగటి చిన్న కోరాడు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గూడెం ఎస్టీ కాలనీలో పర్యటించామన్నారు. బాలన్నగూడెంలోని ఎస్టీ కాలనీ ప్రజలు వారి కాలనీలో 30 అడుగుల లోతు ఉన్న నీళ్ల లేని బావికి ప్రహరీ లేదన్నారు. ఒకప్పుడు 40 కుటుంబాలకు నీరు అందిం చిన ఈ బావిలో ప్రస్తుతం నీరు లేక ప్రమాదకరంగా మారిందన్నారు. ఎలాంటి ప్ర మాదం జరగకముందే ప్రహరీ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ఎస్ ప్రసాద్, ఎల్పీ ముత్యాలు, గ్రామస్తులు కబ్బాక బాబు, చీమల పుల్లయ్య, వాసం అశోక్,. పబ్బాక సుగుణ, బోడ దాసు తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

విద్యార్థులకు మరింత ప్రోత్సహిస్తాం : కాకులమర్రి లక్ష్మణ్ బాబు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు తన నివాసంలో గురువారం పేద విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ బాబుతో పాటు బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్ రావు మాట్లాడుతూ కొంతమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి అనేక అవస్థలు పడుతున్నట్లు తెలిసిందన్నారు. ఈ మేరకు రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సభ్యులు కాకుల మర్రి ప్రవీణ్‌రావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నిత్యం కూలీ పనులకు వెళ్లే తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు తీసుకోవాల్సిన పరిస్థితి తెలుసుకొని కట్ల భార్గవి ఎర్రల అలేఖ్య కుమిరిశెట్టి పూర్ణసాయి, ఎండి సుహానా, రామదాసు నాగలక్ష్మి, లోటపెటల జ్ఞానలహరికి సైకిల్స్ బహూకరించారు. పేద విద్యార్థులు విద్యలో ఉత్సాహంగా ఉన్నట్లయితే వారికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోరిక గోవింద నాయక్ గడదాసు సునీల్ కుమార్ ఎం డి ఖాజా పాషా తాడూరి రఘు కుమ్మరి చంద్రబాబు కావిరి చిన్ని క ష? ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.


కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్



జాతీయ కుష్టు నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా మహాదేవ పూర్ కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం కాళేశ్వరం వైద్యాధికారిని డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో విద్యార్థినులకు లెప్రసి వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. కుష్టు లక్షణాలుంటటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిక్షలు చేయించుకుని, వ్యాధి నిర్ధారణ అయితే మందులు పంపిణీ చేస్తారని అన్నారు. అనంతరం విద్యార్థినిలచే ప్రతిజ్ఞ చేయించారు. లెప్రసీ నోడల్ పర్సన్ అడప రాజరమణయ్య, కేజీబివి ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు మాధవి, ప్రేమలత పాల్గొన్నారు.

అంబటిపెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ...



మహాదేవపూర్ మండలం అంబటిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ కళ్యాణి ఆదేశాల మేరకు సూరారం గ్రామంలోని జెడ్‌పిఎస్ఎస్‌లో గురువారం విద్యార్థినిలకు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సూరారం వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం శైలజ, ఆశ వర్కర్లు శ్రీదేవి, సారక్క తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం-మహాదేవపూర్ మధ్య ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ-మహాదేవపూర్

ములుగు జిల్లా తడవాయి మండలంలోని మేడారం గ్రామంలో బుధవారం నుండి జరుగుతున్న మినీ మేడారం జాతర సందర్భంగా మహారాష్ట్ర నుండి మంచిర్యాల జిల్లా వయా కాలేశ్వరం మహాదేవపూర్ మీదుగా రాకపోకలు సాగుతున్నారు. దీంతో గురువారం మహాదేవపూర్ కాలేశ్వరం మధ్య ఇసుక లారీలు, అటు భక్తుల వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తింది. పోలీసులు వచ్చి ఎలాంటి ట్రాఫిక్ లేకుండా క్లియర్ చేయడంతో భక్తులు యధావిధంగా వారి వాహనాల ద్వారా ప్రయాణం కొనసాగించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ మహిళా నాయకురాలుకుంజ కుసుమాంజలి సూర్య ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ పుష్పలత, మాజీ సర్పంచ్ రణధీర్. కొత్తగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, సుంకరబోయిన మొగిలి, లావణ్య, వెంకన్న, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్ , సురేష్, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, కంగల నాగేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న శ్రీ సంత్‌సేవలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా జరపాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ కోరారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లిఫిబ్రవరి 15న (సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలన్నారు. తెలంగాణ గిరిజన సంఘ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని జిల్లా వ్యాప్తంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్ననాయక్ జిల్లా నాయకులు కిషన్ నాయక్, బావుసింగ్ నాయక్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు



సరోజిని నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆంగ్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం బ్రహ్మానందారెడ్డి మాట్లాడుతూ సరోజినీ నాయుడు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసము, స్పెల్బీ లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఇంగ్లీష్ డిపార్టుమెంట్ టీచర్స్ యాదవ రెడ్డి, సోమనాథరాజు, వీరేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్లభాషా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:

సరోజినీ నాయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు దేవేంద్ర చారి మాట్లాడుతూ ఫిబ్రవరి 13, 1879న హైదరాబాద్‌లో జన్మించిన సరోజినీ నాయుడు ఆమె భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, శక్తి, వాగ్ధాటికి చిహ్నంగా మిగిలిపోయిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయులు ధనుంజయ్, దస్తగిరిలను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బిక్షం, లక్ష్మీనారాయణ, సుధాకర్, రామేశ్వర్‌రావు, వి.శ్రీనివాస్, రవీందర్, కొలిపాక శ్రీనివాస్, అరుణ, శోభ కుమారి, నజీమా, విజయ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

సేవాలాల్ మహారాజ్ నియోజకవర్గ నాయకులు కిషన్ నాయక్

నవతెలంగాణ-తొర్రూర్

ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును పురస్కరించుకొని ప్రభుత్వ అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని పాలకుర్తి నియోజకవర్గ సేవాలాల్ మహారాజ్ బంజారా ఎంప్లాయిస్ అధ్యక్షులు ధరావత్ కిషన్ నాయక్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ బంజారా (లంబాడీల) ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు.

తాండ్ర కుమార్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎంసీపీఐయూ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి అమరజీవి తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సందర్భంగా 2025 ఫిబ్రవరి 14 నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా భూమి , ఇండ్లు , ఇండ్ల స్థలాలు -ప్రభుత్వ విధానాలు-మన కర్తవ్యం అనే అంశంపై జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తాండ్ర కుమార్ తన స్వగ్రామం



మియాపూర్‌లో పటేల్, పట్వారి గిరికి వ్యతిరేకంగా ప్రారంభమైన తన ఉద్యమ ప్రస్థానం దేశంలో, రాష్ట్రంలో ఎంసీపీఐయూ పార్టీని రాజకీయంగా,సైద్ధాంతికంగా నిలబెట్టడంలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. ఫిబ్రవరి 14న 11 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాండ్ర కుమార్ స్మారక స్థూపం నుండి టేకు నరసింహనగర్ వరకు ప్రదర్శన నిర్వహించి తదనంతరం తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ చేసుకొని సభ నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమానికి ఎంసీపీఐయూ పార్టీ జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, వివిధ వామపక్షాల నాయకులు హాజరవుతారని అన్ని వర్గాల ప్రజలు, ఈకార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకరపత్ర ఆవిష్కరణలో ఎంసీపీఐయూ బొల్లోజు రామ్మోహన్‌చారి, బానోతు ఈసు, పుల్లన్న, దుగ్గిరాల వెంకన్న, ధరావత్ వీరన్న, ఆంగోతు లక్ష్మణ్, కృష్ణ,మురళి తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ కేర్‌లో అద్భుత అవకాశాలు

మెడికల్ ఆఫీసర్ జ్వలిత

నవతెలంగాణ-తొర్రూర్

ఆసక్తి ఉంటే హెల్త్ కేర్ రంగంలో అద్భుత అవకాశాలు ఉంటాయని మండల వైద్యాధికారి బి.జ్వలిత అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫేర్వెల్‌డే గురువారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. వీడ్కోలు పొందుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కళాశాలతో అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి.నందనాదేవి, డాక్టర్ ఎం.ప్రియాంకలతో కలిసి మెడికల్ ఆఫీసర్ జ్వలిత ప్రసంగించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని, సాకారం దిశగా కషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.అశోక్, డైరెక్టర్లు భూక్య శ్రీను, మచ్చ సాగర్, యాదగిరినాయక్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం బోడగుట్ట తండా గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలన్నింటిని అమలు చేయాలని న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న కోరారు. ఈ నెల 20వ నిర్వహించే చలో హైదరాబాద్ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మహబూబాబాద్ మండలం బోడగుట్ట తండాలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న , అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, పార్టీ నాయకులు ఎస్‌కే.బాబన్న, పులిగిల్ల బాలమల్లు, ఎస్‌కే.మహమూద్, మల్లేశం, నరాల గట్టుమల్లు, శ్రీశైలం, లింగమూర్తి, పులిగిల్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



వాహనాల వేలం

రూ.నాలుగు లక్షల ఆదాయం

నవతెలంగాణ-గూడూరు



ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ గూడూరు శాఖ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన వాహనాల వేలం పాటలో ప్రభు త్వానికి రూ.నాలుగు లక్షల ఇరవై మూడు వేల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. మహ బూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, బి.కిరణ్ ఆధ్వర్యంలో వాహనాలకు బహిరంగ వేలం గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా రూ.3,63,800/-, జీఎస్‌టీ దీనికిగాను జీఎస్‌టీ రూపంలో రూ.59,304, మొత్తంగా రూ.4,23,104లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు . ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావుపేట, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాదలకు చెందిన సుమారు 80 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, కిరణ్, ఎస్సై రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూర్

ఈనెల 15న ఉదయం 9 గంటలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంత్ సేవాలాల్ 286 వ జయంతి సందర్భంగా పాలకుర్తి సేవాలాల్ భవన్ లో నిర్వహిస్తున్న సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ మండలంలోని బంజారా ప్రజలు, వివిధ బంజారా సంఘాల నాయకులు, బంజారా ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

రైలు ఢీ.. వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-గార్ల:

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మతిస్థిమితం లేని వృద్ధురాలు మృతి చెందిన విషాద సంఘటన స్థానిక రైల్వే స్టేషన్‌లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అంబటి సక్కుబాయి (65) అనే వృద్ధురాలు మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఉంటుంది.స్థానిక రైల్వే స్టేషన్ కి వెళ్లి రైలు పట్టాలు దాటుతుండగా వరంగల్ వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మహబుబాబాద్ జీఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ క్రీడల్లో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపల్ బైరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11, 12 వ తేదీలలో హైదరాబాద్ జవహర్లా ల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ నందు జరిగిన టువంటి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పూర్వ వరంగల్ జిల్లా నుండి వివిధ క్రీడలు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, షటిల్ , టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోస్, జంప్స్ లో వరంగల్ నుండి వివిధ పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు బాలురు, బాలికల విభాగంలో ఖో-ఖో, షటిల్ (సింగల్, డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగల్, డబుల్స్), చెస్ విభాగంలో పాల్గొని ప్రథమ బహుమతిని పొంది రాష్ట్ర స్థాయిలో ఓవరాల్ ఛాంపియన్ గా రావడం వరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇది వరుసగా 4వ సంవత్సరమని గుర్తు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.బైరి ప్రభాకర్, వివిధ విభాగాధిపతులు, ఆచార్యులు అభినందించారు. అలాగే లెక్చరర్స్ అయినటువంటి. టి.శ్రీనివాస్ రావు, బి.సంపత్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ కులగణన తప్పులతడక..

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక అని అది చిత్తుకాగితంతో సమానమని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు రీసర్వే చేయడాన్ని నిరసిస్తూ గురువారం వరంగల్ నగరంలోని సాయి కన్వెన్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే నరేందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ వాళ్లే తూట్లు పొడిచారని మండిపడ్డారు. కులగణన సర్వేలో బీసీల జనాభాను దాదాపు ఐదున్నర శాతం తక్కువగా చూపించి బలహీన వర్గాల గొంతు కోయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. కులగణన చివరి నివేదికలో 22లక్షల మందిని లేనట్టుగా చూపడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనియెడల బీసీలందరూ ఏకమై ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే బూటకపు సర్వే అని, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బీసీలకు ప్రతి ఎన్నికలలో ఎక్కువ సీట్లు కేటాయించారన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, నాయకులు రమేష్‌బాబు, కుందారపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా.. ఆంగ్ల భాషా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆంగ్ల భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆమె ఆంగ్ల భాష కోసం చేసిన కృషిని స్మరిస్తూ వేడుకలు నిర్వహించారు. ఆంగ్ల భాషా దినోత్సవ కార్యక్రమానికి ఎంఈఓ రత్నమాల హాజరై మాట్లాడాడు. భాషా దినోత్సవ పాటించాలని తెలంగాణా రాష్ట్ర విద్య, పరిశోధన మండలి హైదరాబాద్ సూచనల మేరకు పాఠశాలలో ఆంగ్ల భాషా ఉపాధ్యాయులు లక్ష్మణ్ వినయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన వ్యక్తృత్వ, పోస్టల్ ప్రిపరేషన్ కాపింగ్ జెస్సీ, ఆంగ్లపద్యాలు, నాటికలు, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనుముల శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన సభకు ఎఈవో వి.రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి సారి ఆంగ్ల భాషా దినోత్సవం జరుపుకోనుటను అనుమతించినందుకు సంతోషిస్తున్నామన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన అనపర్తి ఏకాంతం, పర్వతగిరి టౌన్ బూత్ కన్వీనర్ పోకల శంకర్ మేనల్లుడు వివాహం గీసుకొండ ఓంకార్ గార్డెన్ లో జరుగగా, అలాగే మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు కుమారుడి వివాహానికి, దుగ్గొండి మండలంలోని చాపల బండ గ్రామానికి వెళ్లి నూతన వధూవరులను గురువారం పర్వత గిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదాలు పలికారు. ఈకార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండీ.సర్వర్, సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ, మాజీ ఎంపీటీసీ సరోజన లచ్చు నాయక్, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, బోట్ల వెంకటేశ్వర్లు, కిషన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మైలారం దుర్గమ్మ వేడుకల్లో తోపులాట..

- కాంగ్రెస్, బీఆర్ఎస్
- కార్యకర్తల మధ్య బాహాబాహి
- రణరంగంగా మారిన
- మారమ్మ గుడి ప్రాంగణం
- ఇబ్బందులకు గురైన
- బోనమెత్తిన మహిళలు
- పోలీసుల రంగప్రవేశంతో
- సర్దుమణిగిన గొడవ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని మైలారం గ్రామంలో దుర్గమ్మ పండుగ ఉత్సవాలను ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించు కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మైలారం గ్రామ మహిళలు మొదటగా మారమ్మ తల్లికి బోనాలు సమర్పించి తదుపరి దుర్గమ్మ తల్లికి బోనాలు సమర్పించడం అనవాయితీ. ఈక్రమంలో మొదటగా మహిళలు పెద్దఎత్తున బోనాలు ఎత్తుకొని మారమ్మ తల్లికి చెల్లించడానికి గుడికి వెళుతున్న క్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్థానిక కార్యకర్తలతో కలిసి మారమ్మ గుడికి వెళుతుంది. అదే సమయంలో మైలారం గ్రామస్తుడు ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి స్థానికులతో కలిసి గుడికి వెళుతున్న సందర్భంలో ఇరు పార్టీల కార్యకర్తల నడుమ కొంత ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అనంతరం మారమ్మ గుడిలోకి మేము మొదటగా వెళ్తామని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తల నడుమ ఘర్షణ వాతావరణం నెలకొంది. అది కాస్త పెద్దగా మారి దుమ్ము లేసేలా బాహాబహిగా తోపులాడుకున్నారు. ఒకరినొకరు దుర్భాషలాడుకుంటూ కోపోద్రిక్తులయ్యారు. స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ సిబ్బందితో కలిసి గొడవను సర్దుమణిగేలా చేశారు. ఇరు పార్టీల కార్యకర్తలతో తోపులాటతో ఊకల్ క్రాస్ నుండి మొదలు మారమ్మ గుడి ప్రాంగణం వరకు కొంతసేపు రణరంగంగా మారింది. చివరికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి కార్యకర్తలతో కలిసి మొక్కులు సమర్పించారు. శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి తల్లికి మొక్కులు సమర్పించారు. బోనమెత్తిన మహిళలు ఇబ్బందులకు గురయ్యారు.

ఓంకార్, బీఎన్ రెడ్డి లాంటి నేతలే ఆదర్శం

ఎంసీపీఐ జాతీయ నాయకుడు చందర్ రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మెజారిటీ తీర్మానం అనే పేరుతో బహిష్కరణకు గురైన ఓంకార్, బీఎన్‌రెడ్డి లాంటి నేతలే తమకు ఆదర్శమని ఎంసీపీఐ జాతీయ నాయకుడు మోర్తాల చందర్ రావు అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని అబ్బనికుంటలోగల రైతుభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ తనతో పాటు తమ పార్టీ నాయకుడు సాంబయ్యపై బుధవారం ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా తమపై వ్యక్తిగత కక్షలు, విమర్శలు మానుకొని ఓంకార్ ఆశయ సాధన కోసం పనిచేయాలని ఎంసీపీఐయూ నాయకులకు సూచించారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు సంగతి సాంబయ్య, పానుగంటి నర్సయ్య, బిట్ల సమ్మయ్య, బాషిపాక రమేష్, బలుసునూరి నర్సయ్య, మాదం తిరుపతి, మాలోతు రాజేష్‌నాయక్‌లు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ నెల15న జరిగే సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈసమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొనున్నట్లు తెలిపారు. పర్వతగిరి మండలంలోని ఆయా గ్రామాల, తండాల గిరిజనులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆధునిక పద్ధతిలో నాణ్యమైన విద్యనందించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఆధునిక పద్ధతిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జడ్పీఎస్ఎస్ పాఠశాలలో గురువారం పర్వతగిరి, సంగెం మండలాలకు తెలుగు భాషోపాధ్యాయుల నాల్గవ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో బోధించవచ్చునని తద్వారా విద్యార్థులు ఆసక్తిగా పాఠాలను విని సులభంగా అర్థం చేసుకోవడానికి వీలవుతుందని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు ఈతరహా బోధనకు అలవాటు పడాలని సూచించారు. ఈకార్యక్రమానికి ఆర్‌పీలుగా డాక్టర్ ఎం.భాస్కర్, రాజేందర్‌లు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో 30 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బావులు పూడ్చి వేస్తున్నారని ఫారెస్ట్ సిబ్బందిని అడ్డుకున్న గిరిజనులు

నవతెలంగాణ-నెక్కొండ

గూడూరు మండలం గుండెంగా శివారు సూర్య తండాకు చెందిన పలువురు గిరిజనులు ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే గూడూరు మండలం గుండెంగ గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్య తండాలో కొందరు గిరిజనులు తమకున్న వ్యవసాయ భూములలో సుమారు 10 మంది రైతులు ఇటాచీలతో వ్యవసాయ బావులు తీశారు. ఈ తండా నెక్కొండ మండలం నాగారం రెవెన్యూ పరిధిలో ఉండటం గమనార్హం. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఆబావులను పూడ్చేందుకు పూనుకున్నారు. ఈ క్రమంలో సిబ్బందిని తండావాసులు దుర్భాషలాడుతూ వారిని అడ్డుకున్నారని, లేనిపోని ఆరోపణలు చేస్తూ అధికారులను అడ్డుకోవడం సైతం వీడియో లో రికార్డు అయిందని, తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని, బావులు తీసుకుంటే తప్పేంటని, అధికారులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఈఘటనతో తండాలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఫారెస్ట్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెక్కొండ రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్, ఎస్సై మహేందర్‌లు తండాకు చేరుకున్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు చూపించాలని గిరిజనులను అడుగగా చూపించకపోవడం, అనుమతులు లేకుండా వ్యవసాయ బావులు తీస్తున్నారని అటవీశాఖ అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

ప్రపంచ పౌరుడిగా ఎదగాలంటే ఆంగ్ల భాష తప్పనిసరి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రపంచ పౌరుడిగా ఎదగాలంటే ఆంగ్ల భాష తప్పనిసరి నేర్చుకోవాలని జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం భారత కోకిల సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆంగ్లభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు సరోజినీ నాయుడు చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ప్రపంచ పౌరుడిగా ఎదగాలంటే ఆంగ్లభాష నేర్చుకోవడం తప్పనిసరి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయురాలు శాంతికిరణ్, వి.పరుశురాములు, కె.మౌనికలు విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, సాంగ్స్, స్కిట్స్, టీఎల్ఎం మొదలగు అంశాలపై ఆంగ్ల భాషలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పలు గ్రామాల్లో మినీ మేడారం జాతర

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో బుధవారం, గురువారం రెండు రోజులపాటు మినీ మేడారం జాతరలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో పూజారి గద్దె నాగరాజు ఆధ్వర్యంలో, ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సందర్శకులకు ఉచిత వన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు అన్నారం దుబ్బగూడెంలో ఆదివాసి సంఘం జిల్లా అధ్యక్షులు మాడె కుమార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా మినీ మేడారం జాతర నిర్వహించి సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కష్ణరావుపేట గ్రామంలో అత్యంత వైభవంగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించారు. పెద్దంపేట గ్రామంలో మహదేవపూర్ గ్రామంలో కుదురుపల్లి అటవీ సైనికులు మెయిన్ రోడ్డు వద్ద మినీ జాతర ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రజా ప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు అధికారులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు

అనుమతుల్లేని హోటళ్లపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శ అత్యూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనుమతులు లేని హెూటల్స్, నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం ఆహార భద్రత అధికారికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్యూరి శ్రీకాంత్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా అను మతులు లేకుండా ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వి చ్చలవిడిగా ధనార్జనే ధ్యేయంగా కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లాలో ప్రజలు ప్రయాణాల రిత్యా హెూటలలో భోజనం చేస్తు న్నారని హెూటల్లు దాని అలుసుగా ఆసరాగా చేసుకుని ధనార్జన ధ్యేయంగా కనీసం మౌలిక వసతులు కల్పించకుండా కనీస ప్రమాణా లు పాటించకుండా కొనసాగుతున్నాయని అన్నారు. దీని వల్ల ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా విచ్చల విడిగా నడుస్తున్న హెూటళ్లపై సమగ్ర విచారణ జరిపి డివైఎఫ్ఐ జిల్లా కమిటీని కలుపుకొని జిల్లా వ్యాప్త పర్యవేక్షణ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే జిల్లా వ్యాప్త ఉద్యమాలకు పూను కుంటామని హెచ్చరించారు.

ఓసీ జనాభాను పెంచేందుకే కుట్ర : డీఎస్పీ

నవతెలంగాణ-గణపురం

ఓసీ జనాభాను పెంచుకునేందుకే ప్రభుత్వం కుట్ర చేస్తుందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి అన్నారు. గురువారం మం డల కేంద్రంలో పార్టీ సమావేశం జరిగింది. కండె రవి, జిల్లా ఉపాధ్యక్షుడు కొగిల జితేందర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన కులగణన సర్వే తప్పులు తడకగా ఉందని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఓసీ జనాభాను పెంచి చూపించి బీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభాను తగ్గించి చూ పించినట్టు చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు 20 సంవత్సరాలు విద్యా, ఉ ద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకకు పోవడం జరుగుతుందన్నారు. ఓసి జనాభాను ఎక్కువగా చూపించి రాబోయే రోజుల్లో అన్ని రంగాలలో రిజర్వేషన్లు పొందడానికి చేసిన పెద్ద ఎత్తుగడ అన్నారు. దీనివల్ల బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. సర్వే మళ్ళీ చేపించి ఇది ప్రజా పాలన అని నిరూపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కుర్రి స్వామి నాథన్, మండల నాయకులు ఇంజపెల్లి విక్రమ్, సిహెచ్ రఘు, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలో మేడారం మినీ జాతర వేడుకలు జరుగుచున్న సందర్భంగా మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు మండలంలోని ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ఆదివాసి గిరిజన జాతరైన మేడారం మినీ జాతర జరుగుతున్నందున, నేడు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటాము కాబట్టి మండలంలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించి విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, నాయకులు ఇర్ప జగన్, సోలం రాము తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క ఆర్థిక సాయం

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రానికి(నర్సింగాపూర్) చెందిన వడ్డాల మల్లయ్య ఇటీవల మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వడ్డాల మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, నాయకులు పాక సాంబయ్య, సునీల్ దొర, యానాల సిద్ది రెడ్డి, పాక రాజేందర్, అనుమండ్ల రాజిరెడ్డి, జైపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో బర్డ్ ఫ్లూ భయం !



నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలుగు రాష్ట్రాల ప్రజలను వణికిస్తున్న బర్డ్ ఫ్లూ భయం ఇప్పుడు మండల ప్రజలను వనికిస్తోంది. మండలంలో మినీ మేడారం జాతర ప్రభావం వల్ల స్థానికుల వద్దకు బంధువులు వచ్చే అవకాశం ఉంటుంది. తెలంగాణ సాంప్రదాయ ప్రకారం వచ్చిన బంధువులకు నాన్ వెజ్ పెట్టడం అలవాటు. అంతేకాక జాతర పేరుతో కోళ్లను కోయడం కూడా అనాదిగా వస్తున్న సంప్రదాయం. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుందన్న ప్రభావం ఎంతవరకు పడుతుందోనని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. డాక్టర్లు చెబుతున్న విధానాన్ని బట్టి ప్రస్తుత పరిస్థితులో చికెన్ తినకపోవడమే మంచిదని ప్రజలు అంటున్నారు. ప్రతిరోజు పౌల్ట్రీ ఫార్ములను పరిశీలిస్తూ చనిపోయిన కోళ్లను జెసిబిల సహాయంతో పూడ్చి పెడుతున్నారు వైద్య సిబ్బంది. ప్రాథమిక లక్షణాలు కల్పించినప్పుడే చికిత్స పొందడం మంచిదని అంటున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పౌల్ట్రీ ఫార్మ్, చికెన్ వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ తరుణంలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపారాన్ని తీవ్రగా దెబ్బతీస్తోంది.

చికెన్ తినొద్దు



బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న తరుణంలో చికెన్ తినొద్దు. మండలంలో ఉన్న పౌల్ట్రీ ఫారంను ఎప్పటికప్పుడు సందర్శిస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి దిగుమతవుతున్న కోళ్ల వలన మండలం లోనూ బర్డ్ ఫ్లూ వ్యాపించే ప్రమాదం ఉంది. ప్రస్తుత పరిస్థి తుల్లో చికెన్ తినకపోవడం మంచిది. వైద్యశాఖ పరంగా ప్రజ లకు అవగాహన కల్పిస్తున్నాం. కళ్ళు వాపులు ఊసులు తోడడం శ్వాస సమస్య తలెత్తడం, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, నీరసం, బలహీనంగా ఉండడం వంటి లక్షణాలుంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందిని, డాక్టర్ సంప్రదించాలి. ఈ లక్షణాలు కనిపించిన సమయంలో ఆలస్యం చేస్తే మనుషుల ద్వారా కూడా ఒకరి నుండి ఒకరికి బర్డ్ ఫ్లూ వ్యాపిస్తుంది. ఇది పూర్తిగా వైరస్ సంబంధమైంది. ప్రజలు అప్రమత్తంగా ఉం డాలి. ఎప్పటికప్పుడు డాక్టర్ల సలహాలు సూచనలు పాటించాలి.

– పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రకాంత్, పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్

పంట రక్షణ కోసం విద్యుత్ కనెక్షన్

వ్యక్తిపై కేసు : ఎస్సై

నవతెలంగాణ- ములుగు

అడవి పందుల నుంచి పంట రక్షణకోసం పొలం చుట్టూ బైండింగ్ వైర్ అమర్చి విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెకంటేశ్వర్లు తెలిపారు. ములుగు మండలం అబ్బాపూర్ శివారులో అందిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన ఆదిగొప్పుల చంద్రమౌళి అనే వ్యక్తి తన పొలం చుట్టూ తీగలు అమర్చి విద్యుత్ కనెక్షన్ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఎలక్ట్రీషియన్ ద్వారా విద్యుత్ సరఫరా తొలగించి తీగలను నిర్వీర్యం చేశారు. చంద్రమౌళిని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. రైతులు వన్యప్రాణులను చంపొద్దని, పంటల రక్షణ పేరుతో విద్యుత్ తీగలు అమర్చితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగల అమర్చినట్లు గుర్తించి సమాచారం ఇచ్చిన వారికి రూ.5వేలు బహుమతి అందిస్తామని ఎస్సై పేర్కొన్నారు.

ఆలయవార్షికోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి షిర్డీ సాయి బాబా సందర్శకులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహాల మధ్య బాబా పల్లకిని సాయి భక్తులు భుజాన వేసుకుని పల్లకీ సేవను ఘనంగా చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

లక్ష్మణరావు పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి కాకులమర్రి లక్ష్మణరావు గురువారం మండల కేంద్రంలోని పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన గుమ్మడి రాజయ్య సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయ్ ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఆలూరీ శ్రీనివాసరావు బావ అనంతనేని పిచ్చేశ్వ రరావు ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకవత్ నరసింహనాయక్, నాయకులు ఎండీ బాబర్ గుమ్మడి ప్రసాద్, ఎండీ ఫక్రుద్దీన్, కందాల ఇంద్రారెడ్డి, జాలిపర్తి రామారావు, గుమ్మడి ప్రవీణ్, మునిగాల వెంకన్న, మమత తదితరులు పాల్గొన్నారు.

తునికాకు సేకరణకు ఏర్పాట్లు చేయాలి

టెండర్ల ను తక్షణమే పిలవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తునికాకు సేకరణకు ఏర్పాట్లు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఆదివాసులకు ఇతర పేద మధ్య తరగతి ప్రజలకు వరి పంట తర్వాత తునికాకు 2వ ఆ దాయ వనరుగా దశాబ్దాల కాలం నుండి కొనసాగుతూ ఉందని, తునికాకు సేకరణను ప్రభుత్వాలు రద్దు చేసే కుట్రలు చేస్తు న్నాయని అన్నారు. అందులో భాగం గానే ఫిబ్రవరి నెల కావ స్తున్న, నేటి వరకు ఏజెన్సీ మండలాల్లో తునికాకు సేకరణకు ప నుల టెండర్లకు సంబంధించిన ఎలాంటి చర్యలు అటవీశాఖ అధికారులు చేపట్టకపోవడంతో, ఆదివాసులు ఇతర పేద ప్రజ లు వేసవికాలంలో తమకు రెండవ ఆదాయవనరు రాకుం డా పోతుందని ఆందోళన చెందుతున్నారన్నారు. డిసెంబర్, జనవరిలో తునికాకు సేకరణకు సంబందించిన తునికాకు మోడెమ్ కొట్టే పనుల ప్రక్రియ మొదలుపెట్టి తునికాకు కల్లాల ఏర్పాటుకు పిలిచేవారని అన్నారు. నేటి వరకు ప్రభుత్వం, అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల వేలాదిమంది ఆదివాసి,పేద మధ్యతరగతి ప్రజలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. తక్షణమే టెండర్లను పిలిచి బోడం కొట్టే పనులు ప్రారంభించాలని, అటవీశాఖ అధికారులు తునికాకు సేకరణ పనుల ప్రక్రియ ఏర్పాట్లు చేయాలని కోరారు. తునికి ఆకు సేకరణదారులకు ఏదైనా ప్రమాదం జరుగుతే రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. తునికాకు సేకరణ దారులకు అందుబాటులో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఉంచాలని, 2016నుండి 2022వరకు పెండింగ్ తునికాకు బోనస్ లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ -తాడ్వాయి





మినీ జాతరలో గురువారం ప్రముఖులు సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. నిజామాబాద్ ఐఎఫ్ఎస్ అధికారి సునీల్ హిరావత్, తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్ డాక్టర్ తోకల సంపత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు వనదేవతలను దర్శించుకున్నారు. వీరికి మేడారం ప్రోటోకాల్ అధికారులు మంగపేట తాసిల్దార్ తోట రవీందర్, సజన్ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది దగ్గరుండి దర్శనం చేయించారు. పూజార్లు వారికి స్వాగతం పలికి శాలువా కప్పి వనదేవతల ప్రసాదం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన స్వామి, రానా రమేష్, యూత్ అధ్యక్షులు సిద్దబోయిన భోజారావు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌జేయూ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ తడక సుధాకర్ తండ్రి తడుక భూమయ్య ప్రథమ వర్ధంతి గురువారం మండలంలోని చల్లగరిగేలో గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొని సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిఎస్‌జేయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా నాయకులు గట్టు రవీందర్, బండారు రాజు, బోల్ల రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.